


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 07-02-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 130 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కియాకార్ల కంపెనీ

## తరలిపోతోందనడం అవాస్తవం

- విమర్శలను పట్టించుకోం.. మాది చేతల ప్రభుత్వం
- తప్పుదోవ పట్టించే వార్తలు, పూర్తిగా నిరాధారం
- ప్రభుత్వాన్ని డ్యామేజి చేసే కధనాలపై చర్యలు తీసుకుంటాం
- రాష్ట్ర ప్రగతిని పెంచిన ఘనత మాదే
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



అమరావతి : సోషల్ మీడియా, ఇతర మీడియాల్లో వస్తున్న అసత్య ప్రచారాలు, కథనాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వెలగపూడి సచివాలయంలోని ప్రచార విభాగంలో మంత్రి బుగ్గన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చడానికి కొన్ని ప్రధాన పత్రికలు, మీడియా ఛానళ్లు, రాజకీయ నాయకులు పనిగట్టుకొని ప్రయత్నిస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఇటువంటి వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అనంతపురంలో కొనసాగుతున్న కియా మోటార్స్ సంస్థ (కార్ల తయారీ కంపెనీ) తమిళనాడుకు తరలిపోతుందని పేర్కొంటూ కొన్ని పత్రికల్లో తప్పుడు కథనాలు రాశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాంటి తప్పుడు ప్రచారాల వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవలే కియా పరిశ్రమను ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు సీఎంతో పాటు తనతోనూ మాట్లాడినట్లు ఆయన వెల్లడించారు. పరిశ్రమ అద్భుతంగా పనిచేస్తూ కియా కార్లను ఉత్పత్తి చేస్తోందని, మార్కెట్లో కియా కార్లకు గుర్తింపు వచ్చిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. రూ. 14 వేల కోట్ల పెట్టుబడితో కియా ప్లాంటు ఏర్పాటు చేశారని, పరిశ్రమల శాఖ నుంచి కియాకు పూర్తి సహకారం అందించామని మంత్రి చెప్పారు. కియా పరిశ్రమ నిర్వాహకులు తరువాయి 2లో..

### వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకే

# రైతు భరోసా కేంద్రాలు

- రైతులు నష్టపోకుండా చైతన్యం తీసుకు రావాలి
- వెబ్‌సైట్ ప్రారంభం, లోగో ఆవిష్కరించిన సీఎం జగన్



అమరావతి : రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల కొనుగోలు బుకింగ్ చేసుకునే వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. గురువారం అమరావతిలో అగ్రి మిషన్, కొనుగోలు కేంద్రాల తీరు, రైతులకు లభిస్తున్న ధరలపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాల లోగోను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆవిష్కరించారు. సమావేశంలో కొనుగోలు కేంద్రాలు మరింత సమర్థవంతంగా నడవటానికి సీఎం జగన్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, బాలినేని శ్రీనివాస్, కురసాల కన్నబాబు, అనిల్ కుమార్ యాదవ్, కొడాలి నాని, సీఎస్ తదితరులు పాల్గొన్నారు.

**కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా చూడాలి**

అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన ధరల తరువాయి 2లో..

## ఏపీకి ప్రత్యేక హొదాపై కేంద్రం మొండిచేయి

**రాజ్యసభలో కేంద్రాన్ని నిలదీసిన రాజ్యసభ ఎంపీ వి.విజయసాయి రెడ్డి**



న్యూఢిల్లీ: పార్లమెంట్ సాక్షిగా ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరచిన హామీలను ఎన్డీయే ప్రభుత్వం తుంగలో తొక్కిందని రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కేటాయింపు మొదలుకుని వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే ఆర్థిక ప్యాకేజీ, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల వలన రాష్ట్రానికి వాటిల్లే నష్టం, పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌కు నిధుల విడుదల, విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖ రైల్వే జోన్, వాల్తేరు డివిజన్ తరలించే ప్రయత్నాల వరకు పలు కీలక అంశాల విషయంలో రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య, సవతి తల్లి వైఖరిని తరువాయి 2లో..

### పెన్షన్ల తొలగింపుపై

## రాష్ట్రవ్యాప్త నిరసనలు

అమరావతి: పింఛన్ల తొలగింపును నిరసిస్తూ ఈ నెల 10న రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపట్టాలని పార్టీ నేతలకు టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు.

పార్టీ నేతలతో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. 7లక్షల మందికి పించన్ల తొలగింపు అన్యాయమన్నారు. సోమవారం పించన్లపై అన్ని మండలాల్లో ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. స్పందన కార్యక్రమంలో వినతులు అందజేయాలని.. మళ్లీ అందరికీ పెన్షన్లు వచ్చేలా పోరాడాలన్నారు. ఒక్క పించన్ తొలగించినా సహించేది లేదన్నారు. వృద్ధుల నుంచి రూ 500వసూళ్లు చేస్తే సహించేది లేదన్నారు. వృద్ధులకిచ్చే పెన్షన్లలో వైసీపీ ముడుపులు హేయమన్నారు.వాలంటీర్లంతా వైసీపీవాళ్లేనని ఆ పార్టీ ఎంపీనే ఈ విషయాన్ని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

వికలాంగుల నుంచి రూ. 500 వాలంటీర్లే వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్ల అక్రమ వసూళ్లను అడ్డుకోవాలని కార్యకర్తలను ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులకు టీడీపీ అండగా ఉండాలన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 54 లక్షల మందికి పెన్షన్లు అందించామని.. పెన్షన్ రూ.3వేలకు పెంచుతామని వైసీపీ మోసం చేసిందని ఆరోపించారు. బతికున్న వాళ్లను చనిపోయినట్టు చూపడం.. పెన్షన్లు తొలగించడం అమానుషమన్నారు.

## శ్రీనివాసరెడ్డి దోషి

### ఫోక్సో స్పెషల్ కోర్టు తీర్పు



నల్గొండ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హాజీపూర్ వరుస హత్యల కేసులో తీర్పు గురువారం వెలువడింది. మైనర్ బాలికలపై అత్యాచారం, హత్య కేసులో శ్రీనివాసరెడ్డిని ఫోక్సో స్పెషల్ కోర్టు దోషిగా నిర్ధారించింది. మూడు కేసుల్లో శ్రీనివాసరెడ్డి నేరస్తుడిగా ప్రాసిక్యూషన్ నిరూపించిందని, దీనిపై ఏమైనా చెప్పుకుంటావా అని న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డిని అడిగారు. తనకే పాపం తెలియదని, పోలీసులు తనను కొట్టి ఒప్పించారని రోదిస్తూ చెప్పాడు. తన తల్లిదండ్రులు వృద్ధులని, వారిని తానే చూసుకోవాలని, తల్లిదండ్రులు ఎక్కడున్నారో కూడా తెలియదని శ్రీనివాస రెడ్డి న్యాయమూర్తికి చెప్పాడు.

## ఆర్గానిక్ మిల్క్ ప్రొత్సాహాన్ని చేపట్టాలి

అమరావతి : రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టామని, వచ్చే మే నెలలోపు అన్ని ఏర్పాట్లు జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికే ఆదేశించారని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. భవిష్యత్తులో భరోసా కేంద్రాలు సేకరణ కేంద్రాలుగా కూడా మారాలని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ పటిష్టత కోసం కీలక చర్చ జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. సుబాబుల్, యుకలిప్టస్ ధర కోసం సహాయం అందించేందుకు కమిటీని ఏర్పాటు చేపినట్లు తెలిపారు. రైతులకు అందించే గిట్టుబాటు ధరను రైతు భరోసా కేంద్రాల్లో బోర్డుల ద్వారా ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. తరువాయి 2లో..




# సచివాలయాల సేవలు వేగవంతం చేయాలి

**సచివాలయ ప్రత్యేక అధికారి కన్నబాబు**



విశాఖపట్నం: రాష్ట్రంలో ప్రారంభించిన సచివాలయాల సేవలను మరింత విస్తృతం, వేగవంతం చేయాలని సచివాలయ ప్రత్యేక అధికారి కన్నబాబు ఆదేశించారు. గురువారం ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లు తాసిల్దార్లు, ఎంపీడీవోలతో ఈ విషయమై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గృహాల డేటా మ్యాపింగ్‌ను శత శాతం పూర్తి చేయాలన్నారు. రజకులు, నాయిబ్రాహ్మణులు, టైలర్లు పారితోషికానికి అర్హులైన వారిని గుర్తించాలన్నారు.

సచివాలయాల్లో మౌలిక వసతులను వేగంగా కల్పించాలని, ఉద్యోగులు వాలంటీర్ల హాజరు పక్కాగా నిర్వహించాలన్నారు

**సచివాలయ సేవలు పారదర్శకంగా వేగంగా నిర్వహిస్తున్నాం**
**జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**

విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ సచివాలయ సేవలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో కొన్ని క్లస్టర్లు ఉంటాయని, అక్కడ నుండి వాలంటీర్లు ప్రతిరోజు రావడం ప్రయాసతో కూడిన పని కాబట్టి సదరు క్లస్టర్ పరిధిలోని బయోమెట్రిక్ ను ఏర్పాటు చేసినట్లయితే పనులు వేగంగా అవుతాయని తెలియజేశారు. దీనిపై రాష్ట్రస్థాయి అధికారులు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.

**నివాసం ఉన్నచో చోటనే పెన్షన్**

ఆరోఖ్యరాజ ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్యకార్యదర్శి ఆరోఖ్యరాజ్ మాట్లాడుతూ పింఛను లబ్ధిదారులకు వారు నివాసం ఉన్న ప్రాంతంలోనే పింఛను అందజేయాలని, అర్హులైన వారు స్థానిక సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు పరిశీలనలో వారికి గ్రామంలో గల ఆస్తులతో పాటు ఇతర్రతా ఏమైనా ఆస్తులు భూములు ఉన్నట్లయితే దానిని అధికారులు పరిశీలించి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. పెన్షన్ తొలగించిన వారు వారి అర్హతను రుజువు చేసుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు. పారదర్శకత కొరకు లబ్ధిదారుల జాబితాలను సచివాలయంలో తప్పక ప్రదర్శించాలని, వివిధ పథకాలను గురించిన పోస్టర్లను కూడా సచివాలయంలో ప్రదర్శించాలని చెప్పారు. హైదరాబాద్ నుండి గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్, పౌరసరఫరాల శాఖ సెక్రటరీ కోన శశిధర్ పాల్గొన్నారు. విశాఖ నుండి జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్, డి ఆర్ వో ఎం. శ్రీదేవి, డిఆర్డిఏ పిడి వి.విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈవో నాగార్జున, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. గోవింద రావు పాల్గొన్నారు.

# నగరంలో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు

## పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో చిరువ్యాపారులు సహకరించాలి : జిల్లా కలెక్టర్




విజయనగరం : నగరంలోని చిరు వ్యాపారులు, వీధివిక్రయ దారులకు గుర్తింపు కార్డులు జారీ చేసే ప్రక్రియను నగరపాలక సంస్థ యంత్రాంగం ప్రారంభించింది. పట్టణప్రాంత పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో గుర్తించిన 1388 మంది వీధివిక్రయ దారులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం గుర్తింపు కార్డులను జారీ చేశారు. పట్టణంలోని పలు కూడళ్లలో వారు ఎలాంటి ఆటంకాలు లేకుండా వారి వ్యాపారం కొనసాగించేందుకు నగరపాలక సంస్థ, పోలీసు శాఖల నుండి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా వుండటంలో ఈ గుర్తింపుకార్డులు దోహదపడతాయి. చిరువ్యాపారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కూడా మెప్మా, నగరపాలక సంస్థలు తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ గుర్తింపుకార్డులు కలిగి వున్న చిరు వ్యాపారులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తున్నాయి. నగరంలోని ఆనందగజపతి కళాక్షేత్రంలో మెప్మా, నగరపాలక సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో వీధివిక్రయ దారులకు గుర్తింపు కార్డుల జారీని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్ లాల్, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. గుర్తింపుకార్డులతో పాటు పలువురికి బ్యాంకు రుణాలను కూడా అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి డా.ఎం.హరిజవహర్ లాల్ మాట్లాడుతూ నగరం పరిశుభ్రత అంశంలో రోజురోజుకు మెరుగవుతోందని, నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో చిరు వ్యాపారులు, వీధివిక్రయదారులు నగరపాలక సంస్థకు సహకరించాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించవలసి వుందని ఇందులో నగర పౌరులు, ముఖ్యంగా చిరు వ్యాపారులు సహకరించాలన్నారు. శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ నగర ప్రజలకు ఏసమయంలోనైనా తన అండదండలు వుంటాయని ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చన్నారు. తనను శాసనసభ్యునిగా కంటే ఆప్తమిత్రునిగా భావించి సహాయం పొందాలన్నారు. నియోజకవర్గ పరిధిలో త్వరలోనే 20వేల మందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా ఆయా కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం సాధ్యమవుతుందనే కారణంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా సంఘాలకు అన్నివిధాలా సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్య ద్వారానే ఆయా కుటుంబాల ప్రగతి సాధ్యమని భావించి అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మనబడి నాడు-నేడు, ఆంగ్ల మాధ్యమబోధన వంటి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేపడుతున్నారని, మహిళలంతా తమ పిల్లలను చదివించి ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. నగర పాలకసంస్థ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, మెప్మా పథక సంచాలకులు కోట సుగుణాకర్ రావు, జాయింట్ కలెక్టర్-2 ఆర్.కూర్మనాథ్, అసిస్టెంట్ ఎల్.డి.ఎం., నగర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధివిక్రయదారుల అయ్యప్ప సంఘానికి డిసిసిబి ద్వారా రూ.2.50 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు.

నగరపాలక సంస్థ పరిధిలోని 121 మహిళా స్వయంశక్తి సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.10 వేలు వంతున రూ.12.10 లక్షలు రివాల్వింగ్ ఫండ్ అందజేశారు.

## సాదాబైనామా రెగ్యులరైజేషన్‌కు ధరఖాస్తులు స్వీకరణ

### మే 31వ తేదీ వరకు గడువు పొడిగింపు

విజయనగరం : ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎంఎస్ సంఖ్య 321, 2018 జూన్ 21వ తేదీ ప్రకారం రిజిస్టరు కాని డాక్యుమెంట్లు (సాదాబైనామా) రెగ్యులరైజేషను చేసుకొనుటకు గాను ఫారం-ఎక్స్‌లో దరఖాస్తులు స్వీకరించుటకు ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని జిల్లా కలెక్టరు డా.ఎం.హరి జవహర్ లాల్ తెలిపారు. ప్రభుత్వం వారు దరఖాస్తులు స్వీకరించుటకు నిర్ణయింపబడిన కాలపరిమితిని ధఫధపాలుగా పెంచుతూ జి.ఓ.ఎంఎస్ సంఖ్య 501, 2018 అక్టోబరు 10వ తేదీ ప్రకారం 2018 అక్టోబరు 31వ తేదీ వరకు పొడిగించియున్నారని, సదరు కాలపరిమితి ముగిసిందన్నారు. ప్రభుత్వం వారు ఆఖరి అవకాశంగా 2020 మే 31వ తేదీ వరకు గడువు పొడిగింపు చేయుచూ ఆర్.ఒ.ఆర్. చట్టం 1971, రూల్స్ 1989 ప్రకారం ఫారం-ఎక్స్ క్రింద గ్రామ క్రయ పురోణీలు (సాదబైనామా) క్రమబద్ధీకరణ చేయుటకుగాను ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎంఎస్ సంఖ్య 23, రెవిన్యూ (లేండ్స్) డిపార్ట్మెంట్‌వారు 2020 జనవరి 31వ తేదీ ప్రకారం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.

జిల్లాలో గల అందరు ప్రజలు గతంలో రిజిస్టరుకాని గ్రామ పురోణిలకు సంబంధించి దరఖాస్తులు తహశీల్దారు వారికి అందజేయని యెడల ఈఅవకాసంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులు ఫారం నమూనాలో వారివారి భూములకు సబంధించిన మండల తహశీల్దార్లకు అందజేయవలసినదిగా తెలిపారు.

# ప్రాణం తీసిన అనుమానం



మధురవాడ : అనుమానం ఆ ఇంట విషాదం నింపింది, కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు అనుమానంతో ఇంటి ఇల్లాలినే కడతేర్చాడు, మధురవాడ వాంబే కాలనిలో గురువారం జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహా విశాఖ 5 వ వార్డ్ పరిధి మధురవాడ వాంబే కాలనీ కి చెందిన జోగి శ్రీనివాస రావు ఆటో డ్రైవర్ భార్య జోగి భారతి (28)ని అనుమానంతో మెడకు తాడు బిగించి అత్యంత కిరాతకముగా భార్యను కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. పీఎంపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జోగి శ్రీనివాస రావు భార్య జోగి భారతి ఇద్దరు పిల్లలతో కలసి వాంబే కాలనీ వై బ్లాక్ 15లో నివాసం ఉంటున్నాడు. జోగి భారతిని 2006లో ప్రేమించి వివాహము చేసుకున్నాడు. వీరికి చరిష్మా దేవి, దీక్షిత దేవి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మధ్య కాలంలో తరచూ భార్యభర్తలిద్దరు గొడవలు పడు తున్నారు ఈ నేపధ్యంలో గత నెలలో భారతి పిల్లలతో పుట్టింటికి వెళ్ళింది, భార్య తిరిగి రాకపోవడంతో శ్రీనివాసరావు అత్తవారింటికి బుధవారం వెళ్లి అత్తమామలను బతిమాలి భార్య భారతిని పిల్లలను సక్రమంగా చూసు కొంటానని చెప్పి శ్రీనివాసరావు భార్యను బుధవారం రాత్రి వాంబే కానిలోని తన నివాసానికి తీసుకువొచ్చాడు, ఎప్పటిలాగే రాత్రి భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో భార్యను హతమార్చినట్టు పోలీసులు తెలిపారు, ఈ ఘటనపై పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్షా నిమ్మిత్తమ్ కెజెచ్ కు తరలించారు.



## సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

### పాడేరు శాసన సభ్యురాలు కె. భాగ్యలక్ష్మి



కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ పార్టీ సభను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడేరు శాసన సభ్యురాలు కోటి గుల్ల భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ముందుగా జల్లి బాబులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వార నూకరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలు నవరత్నాలు లో భాగంగా అన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు ఒక్క జగన్మోహన్రెడ్డి అన్నారు. ఎనిమిది, తొమ్మిది నెలల వ్యవధిలోనే ఎంత, అభివృద్ధి చేశారో, ప్రతిపక్ష నాయకులకు అర్ధమవుతుందన్నారు. అనంతరం మండల నాయకులు బడుగు రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో అనేక గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, వైయస్సార్ పార్టీ గెలిచిన తర్వాత, కొయ్యూరు మండలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి బిటి రోడ్లు వేయటం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే భాగ్య లక్ష్మి మాట్లాడుతూ అలాగే రాష్ట్రం వికేంద్రీకరణ జరగాలని జరిగిన నాడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రులు వికేంద్రీకరణ నీ స్వాగతిస్తున్నారు అన్నారు. గిరిజన ప్రాంతాల్లో మినీ బస్సు సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. సంక్షేమమే ధ్యేయంగా, దిశ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయడం మహిళలకు ఎంతో మేలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇంగ్లీష్ ,స్కూల్లో ప్రవేశపెట్టడం వల్ల గిరిజన విద్యార్థిని విద్యార్థులు కు భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుంది అన్నారు. గిరిజన వసతి గృహాల్లో నాడు నేడు లో భాగంగా చుట్టూ ప్రహరీ, త్రాగునీరు, కరెంటు, నూతన వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తే, మొత్తం ఏజెన్సీ ఐదు మండలాలకు త్రాగునీటికి, బోర్లు వంటి మరమ్మతులకు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నెల 11 మండలాలకు, పదిహేను కోట్ల రూపాయల తో పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి, వాలంటరీ ల వ్యవస్థను ఏర్పాటు చేసి, అన్ని సమస్యలు ఒకేచోట పరిష్కరించుకునే విధంగా సచివాలయం ఏర్పాటు చేయడం, చాలా మంచి కార్యక్రమం అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, లు అధిక మెజారిటీతో గెలవాల అన్నారు. ప్రతి పంచాయతీలను వైయస్సార్ జండా ఎగరాలని కార్యకర్తలను కోరారు. అనంతరం మానవహారంగా ఏర్పడి రాజధాని వద్దు, మూడు రాజధానులే ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కు హెచ్పిసిఎల్ వారు ఇచ్చిన స్టడీ మెటీరియల్ పిల్లలకు అందజేశారు. విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి మంచి విద్యతో పాటు మంచి పౌష్టికాహారం కల్పిస్తున్నారు.

ప్రతి విద్యార్థి కష్టపడి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి మెడికల్ ట్రైబల్ కౌన్సిల్ మెంబర్ టి. నరసింగరావు, జల్లి బాబులు, పిఎసిఎస్ అధ్యక్షుడు గజ్జయ్యా దొర, అప్పన్న వెంకటరమణ ,సుమ్మర్ల సూరిబాబు, గాడి సత్తిబాబు, గొకిరి చిన్నారావ్, ధోని బాబ్జి, పోతురాజు బాలయ్య, రాజులమ్మ, తో పాటు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో మేరీ రోజ్, ఏ ఓ రెహమాన్, ఏపీ డబ్ల్యూ శ్రీనివాస రావు, పలు శాఖలకు చెందిన జే ఈ లు వెలుగు ఏపీఎం ఎం పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి

### - గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఎస్ఐ సూచనలు

దేవరాపల్లి : గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎస్ఐ పి. నరసింహమూర్తి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండలంలో పనిచేస్తున్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు కు సమావేశం ఏర్పాటు, చేసిన ఎస్ఐ మాట్లాడుతూ, గ్రామాల్లో పేకాట, దొంగతనాలు, గంజాయి, దిశ వంటి ఘటనలు, స్త్రీలను అగౌరవ పరిచిన, కోడిపందాలు పాల్పడిన, మొదలగు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులుగా చక్కని పేరు తెచ్చుకోవాలని తెలిపారు. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నచో సాధ్యమైనంత మేరకు సచివాలయంలోని గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకునే ల చర్యలు చేపట్టాలని అక్కడ సాధ్యము కాని యెడల స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### - వరస ప్రమాదాలతో విషాదం



దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి గ్రామానికి చెందిన యువకుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇటీవల జరిగిన వరస సంఘటనలతో దేవరాపల్లి గ్రామంలో విషాదం అలుముకుంది. మొన్న ఆర్మీ ఉద్యోగి మృతి సంఘటన నుంచి తేరుకోకముందే, విదేశాల్లో ఉద్యోగం చేసుకొని ప్రస్తుతం పండగ నేపథ్యంలో దేవరాపల్లి వచ్చిన గొంప అప్పలనాయుడు (38)బుధవారం రాత్రి తన అమ్మమ్మ గ్రామం చీడికాడ మండలం నీలంపేట కొత్తూరు గ్రామం వెళ్లి అదేరోజు రాత్రి 10.30 గంటల సమయంలో తన స్వగ్రామం దేవరాపల్లి వస్తుండగా వాకపల్లి -దేవరాపల్లి రోడ్డు మలుపులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడిన సమయంలో తలకు బలమైన గాయం తగిలింది. దీనితో ఆయన అపస్మారక స్థితిలో ఉండడాన్ని గమనించిన స్థానికలు తమ కుటంబసభ్యులకు తెలియ జేశారు. తన భార్య బంధువులు వచ్చి పడిఉన్న అప్పలనాయుడు ను దేవరాపల్లి ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గ మధ్యలో అతడు మృతి చెందాడు. ఈ సంఘటన పై భార్య విజయ స్థానిక పోలీసులకు పిర్యాదు చేసింది.వీరికి ఏడేళ్లు పాప ఉంది. ఈమె పిర్యాదు మేరకు ఎస్ ఐ. పి నరసింహమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

## వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకే రైతు భరోసా కేంద్రాలు

పట్టిక ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రకటించిన ధరలకన్నా తక్కువకు కొనుగోలు చేస్తే వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఎక్కడ రైతు నష్టపోయినా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సూచించారు. దీనికోసం సరైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులనుంచి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. ప్రస్తుతం శనగలు, కందులు మార్కెట్లోకి వస్తున్నాయన్నారు. పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరల రేట్లను గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని, అలాగే కొనుగోలు కేంద్రాల వివరాలు కూడా గ్రామ సచివాలయాల్లో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పంటను కొన్న తర్వాత రైతులకు డబ్బులు వెంటనే అందేలా చూడాలని సూచించారు. రైతుకు కచ్చితంగా కనీస మద్దతు ధరలు రావాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

రైతుల్లో చైతన్యం తీసుకు రావాలి

వారానికోసారి కచ్చితంగా సమావేశం పెట్టుకుని రైతులకు అందుతున్న ధరలపై సమీక్ష చేయాలని, నాలుగు వారాలకోసారి తనతో సమావేశం కావాలని ముఖ్యమంత్రిసూచించారు. ఇది ప్రాధాన్యతతో కూడుకున్న కార్యక్రమం కాబట్టి అలసత్వం జరిగితే రైతుకు తీవ్ర నష్టం కలుగుతుందని, రైతుల్లో చైతన్యం తీసుకు రావాలని తెలిపారు. వచ్చే నెలకల్లా పరిస్థితిలో మొత్తం మార్పులు రావాలని, లేదంటే సంబంధిత అధికారులను కచ్చితంగా బాధ్యుల్ని చేస్తానని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పంటను అమ్ముకునే సమయంలో రైతులకు చిన్న ఇబ్బంది కూడా రాకూడదని స్పష్టం చేశారు. ఈ కీలక అంశాలను అధికారులు సవాల్‌గా తీసుకుని పనిచేయాలని, ఈ క్రమంలో ఆర్థికంగా ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదని తెలిపారు. అదే విధంగా శ్రీకాకుళంలో గోడౌన్ల సమస్యను మిషన్ సభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన సీఎం వైఎస్ జగన్ ఈ విషయంపై అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. కొత్త గోదాముల నిర్మాణం జరిగేంత వరకూ ప్రత్యామ్నాయాలు చూడాలన్నారు.

ఎరువులు, విత్తనాల కంపెనీలను నుంచి మంచి సానుకూల స్పందన ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల పట్ల సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఈకంపెనీలకు మంచి అవకాశాలు కల్పిస్తున్నాయని, ఆమేరకు ధరలు తగ్గించి ఎరువులు, విత్తనాలు అమ్మేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు కచ్చితంగా వినూత్న విధానాలకు దారితీస్తాయన్నారు. వ్యవసాయ శాఖలోనే లీగల్ సెల్‌ను ఏర్పాటు చేస్తున్నామని సీఎంకు వెల్లడించారు. యూనివర్శిటీ సిఫార్సులు ప్రకారం బెంగాల్ గ్రామ్ విత్తనాలను పూర్తిస్థాయిలో సప్లై% చేస్తున్నామని అధికారులు అన్నారు.

## కియాకార్ల కంపెనీ తరలిపోతోందనడం అవాస్తవం

చాలా సంతృప్తిగా ఉన్నారనే విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. తాము పనిమాత్రమే చేస్తామని, గత ప్రభుత్వం మాదిరి ప్రచారాన్ని ఆశించకపోవడం వల్లే తప్పుడు ప్రచారాలు తమపై చేస్తున్నారన్నారు. ఉద్దేశపూర్వకంగా వార్తా కథనాలు రాస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు.

వాస్తవం ఏంటంటే రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుబడులపై ఐఈఎమ్ డాక్యుమెంట్ ప్రకారం 2019 అక్టోబర్ వరకు రూ.15953 కోట్లు పెట్టుబడులు పెడతామంటే రూ.32 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. ఈ ఒక్క సంవత్సరంలోనే ఇది. 2018లో రూ.19800 కోట్ల పెట్టుబడులు పెడతామని ముందుకొస్తే రూ.9500 కోట్లు మాత్రమే వచ్చాయి. 2017లో రూ. 4500 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇది ఐఈఎమ్ డాక్యుమెంట్. బేసిక్ డేటా ఇది. అంతకుముందు నాలుగేళ్ళు ఎలా ఉన్నాయో చూశారు కదా... తాము పనిచేసుకుంటూ పోతున్నాం తప్ప అడ్వర్టైజ్ మెంట్ చేయడం లేదని మంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం 1252 కంపెనీలకు ఏపిఐఐసీ 1057 ఎకరాలు భూకేటాయింపులు చేసిందని చెప్పారు. ఇది కాకుండా ముఖ్యమైన పరిశ్రమలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయని వివరించారు. బిర్లా గ్రూప్‌కు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్. స్మార్ట్ కెమ్ టెక్నాలజీస్, ఏటీసీ టైర్స్, సీఆర్‌ఆర్ కార్పొరేషన్ ఫర్ మెట్రో కోచెస్, హ్యుండయ్ స్టీల్స్, పాస్కో స్టీల్స్ ఇవన్నీ ముందుకొచ్చాయి, చర్చలు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా జూన్ నుంచి నవంబర్ 2019 వరకు 19 యూనిట్లు గ్రౌండ్ అయితే రూ.15,600 కోట్లు పెట్టుబడి గ్రౌండ్ అయిందని వివరించారు. అదే విధంగా 8 యూనిట్లు రూ.7900 కోట్లతో ట్రయల్‌రన్‌కు రెడీగా ఉన్నాయని తెలిపారు. మరో 8 యూనిట్లు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఇదీ తమ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధని...తాము ప్రచారానికి దూరంగా లోప్రొఫైల్‌గా చేయాల్సిన పనిచేస్తున్నామని వెల్లడించారు.

గత ఐదేళ్లలో పరిశ్రమలకు ఇన్సెంటివ్ విషయంలో రూ.3,500 కోట్ల మేర రాయితీలను చెల్లించలేదని.. దాన్ని బట్టే పరిశ్రమల ప్రోత్సహకంపై గత ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం డీపీఆర్ లు లేకుండానే రూ.లక్ష కోట్లకు టెండర్లు పిలిచించిదని మంత్రి గుర్తుచేశారు. గతంలో రూ.40 వేల కోట్లకు పైగా కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల ప్రస్తుతం సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వాటిని తమ ప్రభుత్వం పరిష్కరించుకుంటూ పోతుందని మంత్రి వివరించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని, ఆదాయ జమలను మార్జినల్ గా చూపి రూ.38వేల కోట్లు అప్పు చేసుకునే అవకాశం రాష్ట్రానికి ఉందని మంత్రి ఉదహరించారు. రెవెన్యూ ఆదాయాన్ని బట్టి లక్ష కోట్ల వరకూ అప్పు తీసుకుంటే రాష్ట్రప్రభుత్వం దానికి గ్యారంటీ ఇవ్వొచ్చన్నారు.

పదే పదే తమ ప్రభుత్వంపై విమర్శలు చేసే వారు తమ ప్రభుత్వం సాధించిన విజయాలను కూడా చెప్పాలని హితవు పలికారు. ప్రత్యేకహోదా డిమాండ్ కు తాము కట్టుబడి ఉన్నామని, మొదటినుండి తమ ప్రభుత్వం అదే స్ఫూర్తితో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

## ఏపీకి ప్రత్యేక హోదాపై కేంద్రం మొండిచేయి

ఆయన ఎండగట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో చేసిన చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్రపతి తన ప్రసంగంలో ఆకాంక్షించారు. అందుకే ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ప్రస్తావిస్తున్నాను. రాష్ట్రపతి ప్రసంగం పునర్విభజన చట్టం, అందులో పొందుపరచిన హామీల అమలు విషయంలో ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో అయిదు కోట్ల మంది ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలపై నీళ్ళు గుమ్మరించినట్లయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆర్థిక, ద్రవ్య పరిస్థితిపై కేంద్రం మరింతగా దృష్టి సారించాలి. కానీ విశాఖపట్నంలో మూడేళ్ళ క్రితం ప్రారంభించిన ఐఐఎం ఇంకా తాత్కాలిక క్యాంపస్‌లోనే నడుస్తున్నా శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారాయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయానికి వస్తే రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంట్ సాక్షిగా అప్పటి ప్రధానమంత్రి ఇచ్చిన హామీ ఇది అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించినపుడే మాత్రమే పునర్విభజన చట్టానికి సార్థకత చెప్పారు. హోదా ఇవ్వనపుడు పునర్విభజన చట్టానికి అర్థమే లేదని ఆయన వాదించారు. ప్రత్యేక హోదా ఇవ్వడానికి 14వ ఆర్థిక సంఘం అంగీకరించడం లేదని చెబుతూ ఎన్డీయే మంత్రులు పదేపదే పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి సభను తప్పుదోవ పట్టించారు. 14 లేదా 15వ ఆర్థిక సంఘాల విధివిధానాలు ఖరారు చేసేటపుడు ప్రత్యేక హోదా అంశం వారి పరిధిలోకి తీసుకురాలేదన్నది వాస్తవం. ఇక ప్రత్యేక హోదా గురించి ప్రభుత్వానికి తాము ఎలాంటి సిఫార్సు చేయలేదని 14వ ఆర్థిక సంఘం అధ్యక్షులు గోవిందరావు, డాక్టర్ అభిజిత్ సేన్ గతంలోనే రాతపూర్వకంగా ప్రకటించారు. ప్రత్యేక హోదా గురించి 15వ ఆర్థిక సంఘం నివేదిక కూడా అదే చెప్పిందంటూ ఆ నివేదికలోని ఒక పేరాను ఆయన చదివి వినిపించారు. 39;కొన్ని రాష్ట్రాలు ప్రత్యేక హోదా గురించి విజ్ఞప్తి చేశాయి. కానీ అది మా విధివిధానాల్లోకానీ పరిధిలో కానీ లేదు. ప్రత్యేక హోదా కోసం రాష్ట్రాల నుంచి వచ్చే విజ్ఞప్తులు, డిమాండ్లను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకునే సంపూర్ణ అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉంది39; అంటూ 15వ ఆర్థిక సంఘం నివేదిక స్పష్టం చేస్తోంది. కానీ ప్రస్తుతం ఉన్న వాల్తేరు డివిజన్‌ను రద్దు చేసి దానిని విజయవాడ డివిజన్‌లో కలుపుతామని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎట్టి పరిస్థితులలోను ఆమోదించే ప్రసక్తే లేదని విజయసాయి రెడ్డి అన్నారు. దేశంలోని రెండు అత్యంత వెనుకబడిన జిల్లాలైన మేవత్ (హర్యానా), దాహోద్ (గుజరాత్)లను కలుపుతూ గురగావ్ - ముంబై మధ్య 60 వేల కోట్లతో ఎక్స్‌ప్రెస్ వే నిర్మించే ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. కానీ పునర్విభజన చట్టంలో కచ్చితంగా అమలు చేయాలని నిర్దేశించిన విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మిగిలిపోయింది. రాష్ట్రపతి తన ప్రసంగలో మైనారిటీ వర్గాల ఆర్థిక, సామాజిక, విద్యా పురోగతి కోసం కృషి చేస్తామని చెప్పారు. అందువలన మైనారిటీలలో ఎలాంటి అభద్రతా భావం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నేను నమ్ముతున్నానని ఆయన అన్నారు.

## ఆర్గానిక్ మిల్క్ ప్రొత్సాహాన్ని చేపట్టాలి

శాశ్వత కొనుగోలు కేంద్రాలుగా మార్కెట్ యార్డులు ఉంటాయని, మొదటిసారిగా గ్రామస్థాయిలో విత్తన సరఫరా జరగనుందని తెలిపారు. కాగా ధరల స్థిరీకరణ కోసం ప్రతీ వారం చర్చ, నిర్ణయాలు తప్పనిసరిగా ఉంటాయని కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ప్రతి నెల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధరల స్థిరీకరణపై సమీక్ష నిర్వహించనున్నారని, వచ్చే ఆర్థిక సంత్సరం పెద్ద ఎత్తున కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్గానిక్ మిల్క్ ప్రొత్సాహాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు, ధరల విషయంలో కచ్చితమైన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి కన్నబాబు వెల్లడించారు. రైతులకు మద్దతు ధర లేకపోతే ప్రభుత్వమే స్పందించి చర్యలు చేపట్టాలని వ్యవసాయ మిషన్ వైఎస్ చైర్మన్ నాగిరెడ్డి తెలిపారు.

## ఆధ్యాత్మిక సేవకు గుర్తింపు



విశాఖపట్నం: వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితికి పి.ఆర్.ఓ. గానే కాకుండా విశాఖ మహానగరంలో పలు ఆధ్యాత్మిక సంస్థలకు, ధార్మిక సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు, ఆలయాలకు గత 27 సంవత్సరాలకు పైగా ప్రతిఫలాన్ని ఆశించకుండా నిస్వార్థ సేవలందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌ను రైల్వే న్యూకాలనీలో గల శ్రీశ్రీశ్రీ లక్ష్మీగణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వీరిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఘనంగా సన్మానించి జ్ఞాపికను, అభినందన పత్రాన్ని అందజేసి వీరి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత ఎం.వి.రాజశేఖర్ మాట్లాడుతూ భగవంతుని దయ వలనే తనకి ఈ ఆధ్యాత్మిక పురస్కారం లభించిందని తెలిపి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించినటువంటి ఈ ఆధ్యాత్మిక పురస్కారాన్ని లక్ష్మీగణేష్‌కు అంకితం ఇచ్చినట్లు ప్రకటించారు. వీరితో పాటు మరొక నలుగురిని కూడా వారి సంఘ సేవలను గుర్తిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీగణేష్ సేవా సమితి అధ్యక్షులు మళ్ల మహేష్, ఆలయ కార్యదర్శి, కోశాధికారి, స్థానికంగా ఉన్నటువంటి వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, రైల్వే న్యూకాలనీ పురప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో మానవహారం




ఆంధ్రవిశ్వకళాపరిషత్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజధానులకు మద్దతుగా వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి.కాంతారావు ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీ వై.యస్.ఆర్. విగ్రహం నుండి ఏ.యూ.మెయిన్‌గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మెయిన్‌గేట్ ఎదుట మానవహారం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేమూరు ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సి.పి. యస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మేరుగ నాగార్జున, నగర అధ్యక్షుడు సిహెచ్.వంశీక్రిష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు.

అనంతరం వై.యస్.ఆర్.సి.పి.యస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, వేమూరు ఎమ్మెల్యే మేరుగ నాగార్జున మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణ ద్వారా మాత్రమే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, గతంలో అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం అవడం వలన గతంలో చెన్నైని, తరువాత హైదరాబాద్‌ని కోల్పోయామని, అభివృద్ధి అంతా ఒకే చోట కేంద్రీకృతం అవడం వలన గతంలో ప్రాంతీయ ఉద్యమాలు వచ్చాయని, అది రాకుండా 13 జిల్లాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గుంటూరువాసిగా ఉత్తరాంధ్ర అభివృద్ధి విశాఖ పరిపాలనా రాజధానిగానే సాధ్యమన్నారు.

నగర అధ్యక్షుడు సిహెచ్.వంశీక్రిష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడి ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి చెందాలన్న, వలసలు ఆగాలన్న విశాఖ పరిపాలనా రాజధానిగా ఉండటం వలన మాత్రమే సాధ్యమన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లతో గెలిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్.సి. ఈ ప్రాంత ఓట్లతో గెలిచి, ఈ ప్రాంతానికి వెన్నుపోటు పొడవటం దారుణమన్నారు.

తక్షణమే ఉత్తరాంధ్ర ఎమ్.ఎల్.ఏ., ఎమ్.ఎల్.సిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమాలలో వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం అధ్యక్షుడు బి.కాంతారావు, వై.యస్.ఆర్.సి.పి. పార్లమెంటరీ వర్కింట్ ప్రెసిడెంట్ బెహర భాస్కరరావు, ఏ.యూ.అధ్యక్షులు:బి.మోహన్, రాష్ట్ర కార్యదర్శులు:ఎస్.కుమారస్వామి, ఎమ్.కళ్యాణ్, ఎమ్.సురేష్, బి.జోగారావు, కె.ధీరజ్ మరియు విద్యార్థి నాయకులు: కె.రంజిత్, నవీన్, కె.ప్రసాద్, సిహెచ్ క్రాంతికిరణ్, సాయిక్రిష్ణ, నిషేక్, రాజ్‌కుమార్, ఉమామహేష్, వెంకటేష్, విజయక్రిష్ణ, అఖిల్, రామ్‌తేజ, నవీన్‌దాస్ మరియు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఖాదార్‌బాబా, రిటైర్డ్ ప్రొఫెసర్ కె.నారాయణ మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా కోటి కుంకుమార్చన

### అధిక సంఖ్యలో తరలి వస్తున్న మహిళా భక్తులు



విశాఖపట్నం: వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహి కంగా నిర్వహిస్తున్న కోటి కుంకు మార్చనలో భాగంగా సామూహి కంగా శ్రీ లలితా సహస్ర నామ పారాయణ జరగింది. కోటి కుంకు మార్చనను పురస్కరించుకొని శ్రీ లలితా పరాభట్టారికా దేవికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, దేవతార్చనలు నిర్వహించడమైనది. ఈసందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు వై.కృష్ణమూర్తి ప్రసంగిస్తూ శ్రీ లలితాదేవి అమ్మవారిని ఆరాధించడమే కాకుండా కుంకుమార్చనలు చేయడం వలన దారిజ్యం తొలగిపోతుందన్నారు. లోకకళ్యాణార్థం శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో కోటి కుంకుమార్చన నిర్వహిం చడం జరుగుతుంది గనుక ప్రతి ఒక్కరు కోటికుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించి శ్రీ లలితా సహస్రనామాన్ని సామూహికంగా పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి దూప, దీప, నైవేద్యములు, మంగళహారతి, మంత్రపుష్పములు భక్తితో సమర్పించడమైనది. విచ్చేసిన వారందరికి అన్న ప్రసాదం వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు వై.కృష్ణమూర్తి, అధ్యక్షుడు సిహెచ్.విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.జగన్‌మోహన్‌రావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎం. వనజాదేవి, కోశాధికారి జి.వి.ఆర్. ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పరవాడ మండల సందర్శన

### సచివాలయ సిబ్బంది, హాజరుపట్టిక పరిశీలన



పరవాడ : తాణాం గ్రామం మరియు పరవాడ మండలాన్ని బుధవారము జిల్లాపంచాయితీ అదికారి సందర్శించారు. అనంతరము అయన సచివాలయం సిబ్బంది యొక్క పనితీరు, హాజరు పట్టికను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న సచివాలయాలును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఒ కరుణాకుమారి, పంచాయితీ విస్తరణా అదికారణి పద్మజ, ఎఇ సుదాకర్ ,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాము ,గ్రామకార్యదర్శిలు మరియు సచివాలయం సిబ్బంది తదితర్లు పోల్లోన్నారు

## 'శ్రీచైతన్య' ఫిట్ ఇండియా ర్యాలీ




నర్సీపట్నం: గురువారం నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఫిట్ ఇండియా కార్యక్రమం గురువారం చేపట్టారు. విద్యార్థులకు పలు అంశాల్లో అవగాహన కల్పించేందుకు సంస్థ ప్రవేశపెట్టిన స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఫిట్ ఇండియా అనే అంశంపై పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుండి నిన్నటి వరకూ జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులకు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులచే పాఠశాల నుండి పెదబడ్డేపల్లి వరకూ ప్లకార్డులు పట్టి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు మంచి అలవాట్లు ద్వారా దేహదారుడ్యాన్ని పెంచుకోవాలని నినాదాలు చేస్తూ మానవహారాన్ని నిర్వహించారు. సమాజానికి మంచి సందేశం అందజేసిన విద్యార్థులకు సంస్థ ఏజీఎం సురేష్, ఆర్ఐ మాకిరెడ్డి రమణ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నారాయణరావు, ఇన్‌చార్జ్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులతోనే అభివృద్ధి సాధ్యం




నర్సీపట్నం: మూడు రాజధానులతోనే అభివృద్ధి సాధ్యమని వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ అన్నారు. గురువారం ఒక రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు అనే నినాదంతో వైసిపి నాయకులు నర్సీపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి వికేంద్రీకరణ కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర రాద్ధాంతం చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆరుగొల్లు రాజుబాబు, గుడిబండ నాగేశ్వరరావు, బేతిరెడ్డి విజయ్‌కుమర్, మహిళా నాయకులు బోడపాటి సుబ్బలక్ష్మీ, చోటి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక




నాతవరం: మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2019-2020 ఆర్థిక సంవత్సరానికి చేపట్టిన రూ.20 కోట్ల పనులకు సంబంధించి నాతవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిడి మల్లికార్జునరావు మాట్లాడుతూ వివిధ పంచాయతీల్లో మేట్లు అధికంగా హాజరు వేసి తప్పులు దిద్దినట్లుగా గుర్తించామన్నారు.

మొక్కల పెంపకంలో తీవ్ర నిర్లక్ష్యం జరిగినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. మండలంలోని గన్నవరం పంచాయతీలో ఒక నివాస గృహానికి సంబంధించిన బిల్లు వేరొకరి చేతికి వెళ్లినట్లు నిర్ధారించామన్నారు. పనుల ప్రదేశంలో బోర్డు ఏర్పాటు చేయాల్సిన ఉన్న వాటిని ఏర్పాటు చేయడంలో వీఆర్పీలు నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. 27 పంచాయతీల్లో సుమారు 12లక్షల వరకు నిధుల్లో తేడాలు రావడం జరిగిందని దీనిపై సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ చంద్రకళ, ఎపిఒ శ్రీనివాస్, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ తొలగింపుపై ధర్నా



నాతవరం: నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో చాలావరకు అర్హత ఉన్నవారిని కూడా పెన్షన్లు తొలగించడం తీవ్ర అన్యాయమని నర్సీపట్నం జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. గురువారం నాతవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి నవశకం సర్వేలో నమోదు చేసుకొని పల్స్ సర్వేలో కూడా ఉండి ఎన్‌పిసి అకౌంట్ సరి చేసి కూడా అన్ని అర్హత ఉండి కూడా చాలా మందికి పింఛన్ తొలగించారన్నారు. ఎందుకు అనర్హత వేటు వేశారో కూడా అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆధార్ కార్డులో వయస్సు మార్పు చేసుకున్న వారికి, వయస్సు తక్కువగా ఉన్నవారికి కూడా కొత్త పింఛన్ మంజూరు చేశారన్నారు. ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వృద్ధులు కేవలం ఈ పింఛన్ల మీదే ఆధారపడి జీవిస్తున్నారని, కొంత మంది వికలాంగుల పింఛన్లు కూడా తొలగించడం ఏంటని ప్రశ్నించారు. తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి రాజేష్, బైన మురళీ, గుడివాడ కృష్ణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రం పని చేస్తోంది

- సిపిఐ జాతీయ నాయకులు నారాయణ
- నర్సీపట్నంలో సిపిఐ కార్యాలయానికి శంకుస్థాపన




నర్సీపట్నం: రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ అన్నారు. నర్సీపట్నంలో నిర్మించ తలపెట్టిన సిపిఐ అల్లూరి సీతారామరాజు భవన్, కామ్రేడ్ గొడ్డేటి దేముడు సమావేశ మందిరం నిర్మాణానికి గురువారం సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, మాజీ ఎమ్మెల్యే మాసం ఆంజనేయులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తిలు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాజ్యాంగానికి వ్యతిరేకంగా పని చేస్తుందన్నారు. దేశంలో మతపరమైన వివాదం తీసుకొచ్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి తుగ్లక్ పాలన చేస్తున్నారన్నారు. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను మరలా పేదలకు ఇచ్చేందుకు లాక్కోవడం విడ్డూరంగా ఉందన్నారు. కోటవురట్ల మండలం టి.జగ్గంపేట పరిధిలో అటవీ బంజరు భూముల నుండి పేదలను వెళ్లగొడితే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు పెట్టడం సరైన నిర్ణయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రర్, జిల్లా నాయకులు ఎజె స్టాలిన్, మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు భార్య చల్లాయ్యమ్మ, విమల, సిపిఐ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరపరా ఉండని ప్రాంతాలు

మధురవాడ: మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 33/11కెవి పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మతుల కారణంగా ఈ రోజు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎచ్ పి సి ఎల్ లేఔట్, హౌసింగ్ బోర్డు కాలనీ, లక్ష్మీవాణి పాలెం, ఎఫ్ సి ఐ లేఔట్, గాయత్రీ నగర్, స్టేడియం ఏరియా, బాబా నగర్, తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజినల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలుపు చేయనున్నట్లు వి తెలిపారు.

వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామాల్లో అడవిరాజులబాబు పండుగ

మాకవరపాలెం: మండలంలోని తూటిపాల, చామంతిపురం, పెద్దిపాలెం గ్రామాల్లో గురువారం అడవిరాజులబాబు పండుగను ఆయా గ్రామస్థులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


## శ్రీ నిత్యానంద త్రయోదశి

విశాఖపట్నం: 2020 ఫిబ్రవరి 7వ తేదీన శ్రీ నిత్యానంద జయంతి ఉత్సవాలను హరే కృష్ణ మూవ్ మెంట్ సంస్థ వారు వుడా చిల్డ్రన్ థియేటర్ నందు అత్యంతఘనంగా నిర్వహించడం జరుగుతుంది . ద్వాపరయుగంలోని బలరామ భగవానుడే నిత్యానంద ప్రభువుగా అవతరించారని శాస్త్రంలో వర్ణించబడింది.

500 సంవత్సరాల క్రితం పశ్చిమ బెంగాల్‌లో శ్రీ కృష్ణచైతన్య మహాప్రభువు యొక్క సహచరుడిగా ఆయన అవతరించారు. వీరిద్దరూ కలసి హరే కృష్ణ మహామంత్రంతో కూడిన హరినామ సంకీర్తనన్నాన్ని ప్రచారంచేసి భారతదేశం అంతటా భక్తీ ఉద్యమంలో ప్రభంజనం సృష్టించారు. కుల, మత, వర్గ తారతమ్యాలతో కూడిన ఆనాటి సమాజంలో సృష్టిలోని ప్రతి ఒక్కరూ ఆత్మ స్వరూపులమని, భగవంతుని అంశలము కాబట్టి భగవంతుణ్ణి సేవించుటకు అందరికీ సమాన హక్కు ఉందని వారు భోదించారు. వీరి భోదనలను ప్రపంచవ్యాప్తంగా అనేక యూనివర్సిటీలలో ఇండోలాజీ విభాగంలో పాఠ్యఅంశాలుగా చేర్చటం జరిగింది.

శ్రీ నిత్యానంద భగవంతుని దివ్య ఆవిర్భావదినోత్సవము సందర్భముగా హరే కృష్ణ మూవ్‌మెంట్ భక్తులు స్వామివారికి సాయంత్రం 6.30 ని.లకు మహాభిషేకం (నిత్యానంద శ్రీ కృష్ణ చైతన్య మహా ప్రభువులకు) సప్తనదుల నుంచి ( గంగ, యమునా, గోదావరి, సరస్వతి, నర్మదా, సింధు, కావేరి) సేకరించి, పవిత్ర జలాలు నిండి ఉన్న 108 కలశాలతో, పంచామృతం, పంచగంధ్య, సువాసనలతో కూడిన పుష్పాలు మరియు వివిధ రకాల పండ్లరసాలతో ఘనంగా మహాభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## శారదానదిని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి - సిపిఐ డిమాండ్



అనకాపల్లి : లక్షలాది మంది ప్రజలకు దాహాన్ని తీర్చుతున్న శారదా నది నీటిని కలుషితం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు కోన లక్ష్మణ అధికార్లను కోరారు. గురువారం స్థానిక శారదానదిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారదానదిలో అన్ని వ్యర్థాలను నిల్వ ఆహార పదార్థాలను ఖాళీ కొబ్బరి బొండాలను, చికెన్, మటన్ వ్యర్థాలను నదిలో వేసి కలుషితం చేస్తున్నా సంబంధిత అధికార్లు చూసీ చూడనట్లు ఉండడం సరికాదన్నారు. శారదా నదిని ఆనుకుని ఉన్న ఆయా గ్రామాల ప్రజలు దానిపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులకు నీరు కలుషితం అవ్వడం వలన త్రాగడానికి, సాగురు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. శారదానది వ్యర్థాల వలన వస్తున్న కంపు వలన బ్రిడ్జిపై వెళ్లే ప్రయాణీకులు, చుట్టు ప్రక్కల ప్రజలు, ఒడ్డున ఉన్న పార్కు, ఆలయానికి వస్తున్న పిల్లలు, భక్తులు ఇబ్బందులకు, వ్యాధులకు గురౌతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. జన సంచారం ఉన్న చోట్ల సిసి కెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి శారదానదిని కలుషితం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని శారదానది ఒడ్డున ఉన్న వ్యర్థాలను తొలగించాలని కోన.లక్ష్మణ కోరారు.మత్తురి సూరిబాబు, జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అహింసాయుధం, సత్యాగ్రహం

గాంధీ అనుసరించిన మతం కొత్తదేమీ కాదు. కోట్లాది భారతీయులు వేలాది ఏండ్లుగా అచరిస్తున్నదే. దానినే గాంధీ అనుసరించారు. అందుకనే ప్రజలు మహాత్ముడిలో తమను చూసుకున్నారు, ఆయనను అనుసరించారు. గాంధీని విమర్శిస్తే ఈ దేశ ప్రజలు మూకదాడులు చేయరు. పిస్తోలు పట్టుకొని బెదిరించరు. కానీ గాంధీని విమర్శించిన వారే తమ మాటలను వెనుకకు తీసుకుంటారు, సంజాయిషీ ఇచ్చుకుంటారు. ఇదే గాంధీకి, ఈ దేశ ప్రజలకున్న నైతిక బలం- అహింసాయుధం, సత్యాగ్రహం. కర్ణాటకలోని బీజేపీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు, అనంత్‌కుమార్ హెగ్డేకు రక్తం మరుగుతున్నది! గాంధీ మహాత్ముడెట్లా అవుతాడనేది ఆయన ఆగ్రహం. బ్రిటిష్‌వారు గాంధీ సత్యాగ్రహానికి భయపడి వెళ్లిపోలేదు, విరక్తి పుట్టి విడిచి వెళ్ళారనేది ఆయన చెబుతున్న చరిత్ర. హెగ్డే దృష్టి లో గాంధీ నడిపింది స్వాతంత్ర్య పోరాటమే కాదు. బ్రిటిష్‌వారితో కలిసి ఆడిన నాటకమది. ఈ కాలపు పిల్లల భాషలో చెప్పాలంటే అదొక ట్వంటీ ట్వంటీ మ్యాచ్! వక్రీకరించిన చరిత్రనే ఇప్పు డు మనం చదువుతున్నామనేది ఆయన బాధ. ఈయన మాటలకు దేశమంతా గగ్గోలు పుట్టడంతో ఆయన సంజాయిషీ ఇచ్చుకున్నారు. తాను గాంధీ పేరే వాడలేదని అంటున్నారు. నిజమే గాంధీ పేరు వాడకపోవచ్చు. కానీ ఆయన మాటలన్నీ వింటే గాంధీని, మహాత్ముడి సారథ్యంలో ఈ దేశ ప్రజలు సాగించిన అహింసాయుత స్వాతంత్ర్య పోరాటాన్ని కించపరిచారనేది స్పష్టంగా తెలుస్తూ నే ఉన్నది. ఆమరణ ఉపవాస దీక్షలను, సత్యాగ్రహాన్ని అపహాస్యం చేస్తూ తాను గాంధీని అనలేదనడం అర్థం లేని వాదన. హెగ్డే తమ ప్రసంగంలో చెప్పినట్టు- స్వాతంత్ర్య పోరాటం జరిపిన వారిలో భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి విప్లవకారులు ఉన్నమాట వాస్తవం. వీరు సాయు ధ మార్గాన్ని నమ్మారు. వారి త్యాగనిరతిని ఎవరూ తప్పుపట్టడం లేదు. హరిహర, బుక్కారాయలకు మార్గనిర్దేశనం చేసిన విద్యారణ్యుడి వంటివారిని కూడా హెగ్డే రెండవ రకం దేశభక్తులుగా పేర్కొన్నారు. చరిత్రలో ఎవరి స్థానం వారిది. ఎవరి పోరాట పంథా వారిది. ఒకరిని ప్రశంసించ డం కోసం మిగతావారిని తూలనాడవలసిన అవసరం లేదు. స్వాతంత్ర్యోద్యమకారులు ఒక్క లాఠీ దెబ్బను తినలేదని, గాంధీ అహింసాయుత పోరాటాన్ని బ్రిటిష్‌వారితో లాలూచీ పడి నడిపారని చెప్పడమే అభ్యంతరకరం. హెగ్డే మాటలపై దుమారం చెలరేగడంతో బీజేపీ పెద్దలు ఈ వ్యాఖ్యలను ఖండించేపనిలో పడ్డారు. ఆరెస్సెస్ మహాత్మాగాంధీని గౌరవంగా చూస్తుందని, ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలను ఆమోదించదని కర్ణాటక బీజేపీ అధికార ప్రతిని ధి అన్నారు. హెగ్డేకు తాఖీదు ఇచ్చినట్టు కూడా కేంద్ర నాయకులు చెబుతున్నారు. కానీ బీజేపీ నాయకుడు హెగ్డే నోటివెంట మహాత్మా గాంధీ ని, స్వాతంత్ర్య పోరాటాన్ని అవహేళన చేసే మాటలు రావడం యాదృచ్ఛికం కాదు. సంఘపరివార్ ఆలోచనా విధానమే వారి నోటి వెంట ఇటువంటి మాటలను పలికిస్తున్నదనే ఆనుమా నం కలుగుతున్నది. ఇదే హెగ్డే మూడేండ్ల కింద- రాజ్యాంగాన్ని సవరించి లౌకికత్వం అనే పదా న్ని తొలిగిస్తామని అన్నారు. బీజేపీ నాయకులు తరచు గాడ్సేను కీర్తిస్తూ, రాజ్యాంగ విలువలను తృణీకరిస్తూ మాట్లాడుతూనే ఉన్నారు. గతంలో భోపాల్ ఎంపీ, ప్రజ్ఞాసింగ్‌ఠాకూర్ గాడ్సేను ప్రశంసిస్తూ మాట్లాడారు. ఉత్తర్రప్రదేశ్‌కు చెంది న బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ కూడా గాడ్సేను దేశభక్తునిగా అభివర్ణించారు. హర్యానాకు చెందిన ఒక మంత్రి అనిల్ విజ్ కరెన్సీ నోట్లపై గాంధీ చిత్రాన్ని తొలిగించి మోదీ బొమ్మ పెడుతామన్నారు. హర్యానాలోని ఒక ప్రభుత్వశాఖ ఖాదీని ప్రచారం చేసే సందర్భంలో గాంధీ స్థానంలో మోదీ బొమ్మను ఇప్పటికే పెట్టింది. ఉప్పు సత్యాగ్ర హం, క్విట్ ఇండియా వంటి పలు ఉద్యమ ఘట్టాలలో ప్రజలతో పాటు పాల్గొనకుండా బ్రిటిష్ పక్షం వహించిన వారే స్వాంత్ర్యపోరాటాన్ని తప్పుపట్టడం ఆశ్చర్యకరం. గాంధీ నాయకత్వంలో దేశ ప్రజలు ఉద్యమిస్తున్నప్పుడు, బ్రిటిష్ వారి విభజించి పాలించు విధానంలో పాచికగా మారి ముస్లింలీగ్‌తో చేతులు కలిపిన ఈ మతవాదుల వారసులే ఇప్పుడు గాంధీని, స్వాతంత్ర్య పోరాటాన్ని తప్పు పడుతున్నారు. భిన్న మతభావనలు, సిద్ధాంతాలు గలవారు నిర్భయంగా వ్యక్తపరిచే, జీవించే లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలనే నాటి స్వాతంత్ర్యోద్యమకారులు కోరుకున్నారు. మతవాదులు కూడా తమ సిద్ధాంతాలను చెప్పుకునే అవకాశాన్ని ఈ ప్రజాస్వామ్య దేశం కల్పించింది. కానీ వాస్తవాలను వక్రీకరించడమే అభ్యంతరకరం. గాంధీకి రహస్య అజెండాలు లేవు. తాను నమ్మినదే బోధించా రు. తాను చెప్పినదే ఆచరించారు. ఆచరించినదే చెప్పారు. గాంధీ తనను ఏనాడూ పరిపూర్ణుడిగా భావించుకోలేదు. తాను నమ్మినదే పరమ సత్యమని చెప్పలేదు. ఆయన ఆత్మకథలో చెప్పిన అనుభవాలను, కార్యాచరణను సత్యంతో ప్రయోగాలుగా అభివర్ణించుకున్నారు. అనేకసార్లు ఆత్మవిమర్శ చేసుకునేవారు. గాంధీ అహింసను బోధించారు. కానీ ఏనాడు అధికారానికి తలవంచలేదు.

## ప్రజా సంకల్పంతోనే సంపూర్ణ మద్యనిషేధం

**- మద్యం లేని సమాజాన్ని సృష్టిద్దాం - ఎపి మద్యవిమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ లక్ష్మణరెడ్డి**



విజయనగరం : రాష్ట్రంలో మద్య నిషేదాన్ని పూర్తిగా అమలు చేసేందుకు గట్టి రాజకీయ సంకల్పం ఉందని, అధికార యంత్రాంగం కూడా జతకూడిందని, దీనికి ప్రజా సంకల్పం కూడా తోడవ్వాలని ఎపి మద్యవిమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వి.లక్ష్మణరెడ్డి కోరారు. మద్యం లేని సమాజాన్ని సృష్టించేందుకు ప్రజలంతా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మద్యం వల్ల కలిగే దుష్పరిణామాలపై అబ్కారీశాఖ ఆధ్వర్యంలో విజయనగరం మండలం సుంకరిపేటలో అవగాహనా సదస్సు గురువారం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కమిటీ ఛైర్మన్ లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల కంటే మద్యనిషేదం అత్యుత్తమమని అభిప్రాయపడ్డారు. మద్యం వల్ల కలిగే దుష్పరిణామాలను, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన పాదయాత్ర ద్వారా తెలుసుకున్నారని, అధికారంలోకి రాగానే దశలవారీగా మద్య నిషేదానికి శ్రీకారం చుట్టారని అన్నారు. బెల్టు షాపులను పూర్తిగా నియంత్రించడమే కాకుండా, ప్రతీఏటా 20శాతం చొప్పు షాపులను తగ్గించుకుంటూ సంపూర్ణ మద్యనిషేదం దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పలు చోట్ల ప్రజల్లో చైతన్యం వచ్చిందని, ఇంకా రాష్ట్రంలో మద్యంలేని గ్రామాల సంఖ్య పెరగాల్సి ఉందన్నారు. మద్యం లేని దేశాల్లో, రాష్ట్రాల్లో నేరాల రేటు, ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గడమే కాకుండా, అభివృద్ధి రేటు కూడా చాలా బాగుందని, అక్కడి ప్రజలు కూడా ఆనందంగా ఉన్నారని చెప్పారు. దేశంలో 70 ఏళ్లుగా మద్యనిషేదం అమల్లో ఉన్న గుజరాత్ రాష్ట్రం అభివృద్ధి గణాంకాలను ఈసందర్భంగా ఉదహరించారు. బీహార్, మిజోరంలో కూడా మద్యనిషేదం విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. అంటే మద్యం లేకపోయినా, అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. మద్యం అలవాటును మానిపించేందుకు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో కూడా ప్రభుత్వం డి-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయనుందని, అలాగే కేంద్రం కూడా మరో 6 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిందని చెప్పారు. ప్రజల జీవితాలను, ఆరోగ్యాన్ని, శాంతి భద్రతలను పాడుచేస్తున్న మద్యాన్ని నిషేదించడం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని సూచించారు.

రాష్ట్రంలో మద్యనిషేదం సంపూర్ణంగా అమలు చేసేందుకు ప్రజలంతా సహకరించాలని లక్ష్మణరెడ్డి కోరారు. జన విజ్ఞానవేదిక జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎంవిఆర్ కృష్ణాజీ మాట్లాడుతూ మద్యనిషేదం అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ప్రశంసించారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్‌వివిఎన్ బాబ్జీరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటిండెంట్ పి.రామచంద్రరావు, పాఠశాల హెచ్‌ఎం ఎ.వి.రమణ, పంచాయితీ కార్యదర్శి పి.వి. సూర్యనారా యణ, పలువురు వాలంటీర్లు, స్థానిక నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లీలారాణి, ఇతర అధికారులు, సిబ్బంది, సుంకరిపేట, మలిచర్ల గ్రామస్తులు పాల్గొన్నారు. డెంకాడ మండలం చింతలవలస ఎం.వి.జి.ఆర్.ఇంజినీరింగ్ కళాశాలలో కూడా, మద్యం కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

## నేడు ఓల్డ్ ఐటిఐలో ఉద్యోగ మేళా...

కంచరపాలెం : కంచరపాలెం ప్రభుత్వ పాత ఐటిఐ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ లో టెక్నిషియన్ మిల్క్ ప్రాసెసింగ్ , ప్యాకింగ్ ఆపరేటర్ ఉద్యోగాల కోస ం ఐటిఐ ఎలక్ట్రిషన్ , ఇన్‌స్టుమెంట్ మెకానికల్, రిఫ్రిజిరేషన్ మరియు ఎయిర్ కండిషన్ పిట్టర్ ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకి .10వేలు వేతనం, ఇఎస్ఐ, క్యాంటిన్ సదుపాయం ,బోనస్ వంటి సదుపాయలు ఉంటాయని తెలియజేశారు . అభ్యర్థులకు కనీస వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు.

అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమఒరిజనల్ సర్టిఫికెట్స్, జెరాక్స్ దృవ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి : ఎంపిడిఒ

నాతవరం: సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు సూచించారు. నాతవరం మండలంలో వైడిపేట, డి.ఎర్రవరం సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయంలో ఉన్న సమస్యలను సచివాలయ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సెలవు పెడితే మూమెంట్ రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. సచివాలయాలకు సంబంధించి సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జె.చిన్నబాబు, షేక్ సలీమాబేగం, ఏఎన్ఎం సత్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా పరిశోధకులు

**వేటూరి ప్రభాకర శాస్త్రి జయంతి. (ఫిబ్రవరి 7)**

కవి, భాషా పరిశోధకులు, చరిత్రకారుడు, రచయిత, విమర్శకుడు, రేడియో నాటక రచయిత, తెలుగు సంస్కృత పండితులు వేటూరి ప్రభాకర శాస్త్రి 1888 ఫిబ్రవరి 7 న కృష్ణా జిల్లా పెద కళ్లేపల్లి లో జన్మించారు. వీరి ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగినది. చెళ్లపిళ్ల వారి శిష్యులై అష్టావధానం, శతావధానం లలో నిష్ణాతులైనారు. తన 19 వ ఏట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హై స్కూల్ లో తెలుగు పండితునిగా రెండేళ్లు పనిచేశారు. 1940 లో తిరుపతి లోని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో తెలుగు శాఖ ప్రదానాచార్యులయ్యారు. ఆ సమయంలో ప్రాచ్య పరిశోధనాలయంలో పరిశోధక పండితులుగా కూడా పనిచేశారు. ఆ కాలంలో వీరి పరిశోధన శక్తి తెలుగు సాహిత్యానికి ఎంతో మేలు చేసింది. ప్రాచీన పద్య సంకలనాలు, కథలు ఎన్నింటినో వెలుగులోకి తీసుకొచ్చారు. వేంకటేశ్వర వచనములు, శృంగార మరుకము, అన్నమాచార్య చరిత్ర, తాళ్ళపాక సంకీర్తనలు మొదలైన వాటిని వెలుగులోకి తెచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నమాచార్య కీర్తనల రాగిరేకులు దొరకగా వాటిని పునరుద్ధరించి ఆ సాహిత్యాన్ని ప్రపంచానికి అందించి వారి జీవితాన్ని సార్థకం చేసుకున్నారు. తెలుగులో అనేక కావ్యాలు రచించడం తో పాటు అనువాదాలు, వివరణ గ్రంథాలు రచించారు. చరిత్రలో లభ్యమవుతున్న మొట్టమొదటి తెలుగు పదము నాగబు అని కనుగొన్నది ఈయనే.

వీరికి ఒక కుమారుడు వేటూరి ఆనంద మూర్తి. ప్రఖ్యాత సినీ గీత రచయిత వేటూరి సుందరరామమూర్తి వీరి తమ్ముని కుమారుడు. 1950 ఆగస్ట్ 29 న తిరుపతి లో ఆయన కన్నుమూశారు.

## సమయం కవి

### 'సెల్లు గోల'

అదే పనిగా వాగుతుంది నా సెల్లు
మాట్లాడేది మాత్రం సొల్లు
వాడతాను టాక్ టైము పుల్లు
భారీగా వస్తుంది నెలసరి బిల్లు
దానిని చూస్తే తూలుతుంది ఒళ్ళు
దానిని చూసి ఫ్రెండ్స్ పడతారు కుళ్ళు
పడుతుంది జేబుకు చిల్లు
వదిలేసాను ఉద్యోగం మిల్లు
అందుకే రాబడి మాత్రం నిల్లు
రోజూ నాన్న తీసుకుంటాడు క్లాసు
తిట్లన్నీ ఊర మాసు
ఇవేమి బాధలు దాసూ

... రచయిత
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : మాఘు; తిథి : త్రయోదశి సా.4.38; పునర్వసు రా.10.46; ఉ.వ.10.56ల 12.31; తె.వ.6.30ల | **శుక్రవారం 07-02-2020**

**మేషం** : నిరుద్యోగులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. సాంఘిక, సేవా కార్యాక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు. ఉద్యోగుల శ్రమకు, నైపుణ్యతకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి.

**వృషభం** : ట్రాన్స్‌పోర్ట్, ఆటోమొబైల్, మెకానికల్ రంగాల వారికి మిశ్రమ ఫలితం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలచోన అవసరం. ప్రయాణాలలో మెళకువ అవసరం. ఫైనాన్సు రంగమందు ఉన్నవారికి చాలా యోగం. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. మొండి బాకీలు కూడా వసూలు అగును. ప్రేమ వ్యవహారములు పరిష్కారమగును. నిరుద్యోగులకు మంచి జరుగును.

**మిథునం** : ఇతరుల కారణంగా మీ కార్యక్రమాలు వాయిదా పడటంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. విద్యార్థు లకు ఏకాగ్రత చాలా అవసరమని గమనించండి. నూతన పరిచయాలు ఏర్పడు తాయి. మొండి బాకాయిలి వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు.

**కర్కాటకం** : స్థిరచరాస్తుల విషయంలో ముఖ్యుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది, మార్కెటింగ్, ప్రైవేటు సంస్థలలోని వారు అధిక శ్రమ, ఒత్తిడికి గురవుతారు. చేపట్టిన పనులలో కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తి కానరాగలదు.

**సింహం** : గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. ఊహించని ఖర్చులు, ఇతర్రతా చెల్లింపులు వల్ల చికాకులు తప్పవు. నిరుద్యోగులకు మధ్య వర్తుల పట్ల అప్రమత్త అవసరం. ప్రత్యర్థులు మిత్రులుగా మారి సహాయం అందిస్తారు.దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది.

**కన్య** : స్త్రీలకు చుట్టు పక్కల వారితో సంబంధ బాంధవ్యాలు నెలకొంటాయి. భాగస్వామికుల మధ్య నూతన విషయాలు చర్చకు వస్తాయి. బ్యాంకు పనులు వాయిదాపడుతాయి.ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు.

**తుల** : విద్యార్థులకు తమ ధ్యేయం పట్ల ఆసక్తి, శ్రద్ధ పెరుగుతుంది. ప్రయోజనకరమైన విషయాలు చర్చించి సత్ఫలితాలు పొందుతారని చెప్పవచ్చు.

**వృశ్చికం** : ముఖ్యమైన వ్యవహారాలు గోప్యంగా ఉంచండి. స్త్రీలకు సన్నిహితుల నుండి అందిన ఆహ్వానాలు సంతృప్తినిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునఃప్రారంభించటానికి చేయు యత్నాలు కలిసివస్తాయి.

**ధనుస్సు** : వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. రావలసిన ధనం అనుకోకుండా చేతికందును. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. సాంఘిక, సేవా కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తారు.

**మకరం** : మాట్లాడలేని చోట మౌనం వహించటం మంచిది. ఉద్యోగస్తుల శ్రమకు, నైపుణ్య తకు అధికారుల నుండి ప్రశంసలు లభిస్తాయి. సొంత వ్యాపారాల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

**కుంభం** : వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదు ర్కుంటారు. స్త్రీలతో సంభాషించేటప్పుడు సంయమనం పాటించండి. విద్యార్థి నులకు ఏకాగ్రత లోపం వల్ల ఆందోళన తప్పదు.. స్థిరచరాస్తుల విషయంలో ముఖ్యుల మధ్య విభేదాలు తలెత్తే ఆస్కారం ఉంది, మార్కెటింగ్, ప్రైవేటు సంస్థలలోని వారు అధిక శ్రమ, ఒత్తిడికి గురవుతారు.

**మీనం** :ఉపాధ్యాయులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికమవుతాయి. గృహంలో మార్పులు, చేర్పులకై ప్రయత్నాలు ఫలిస్తాయి. భూ సంబంధ వ్యవహారము యందు మధ్య వర్తిత్వం జరిపి సమస్యలు పరిష్కారం చేయుదురు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు.

## పన్ను వసూళ్లను వేగవంతం చేయండి



విశాఖపట్నం : జివియంసి పరిధిలో వసూలు కావలసిన ఆస్తిపన్ను, ఖాళీజాగా పన్ను, నీటిఛార్జీలు, డి అండ్ ఓ లైసెన్సు ఫీజులు, కళ్యాణమండపం, షాపులు మార్కెట్లనుండి రావలసిన పీజులా, అద్దెలు మొదలగునవి. నూరు శాతం వసూలు చేయాలని జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశిం చారు. జివిఎంసి సమావేశమందిరంలో సంబంధిత అధికారులు అయిన అదనపు కమిషనర్లు-2, అదనపు కమిషనర్-3, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ), పర్యవేక్షక ఇంజనీరు(నీటిసరఫరా), జాయింట్ డైరక్టర్ (అమృత్), ఛార్టెడ్ అకౌంటెంట్, జోనల్ కమిషనర్లు, రెవిన్యూ ఆపీసర్లుతో సమావేశం నిర్వహించారు. జనవరి నెలాఖరకు గాను రూ.216 కోట్లు ఆస్తిపన్ను వసూలైనదని, ఇంకా 126 కోట్లు వరలకు మార్చి నెలాఖరులోగా వసూలు చేయవలసి ఉన్నదని, వసూలు శాతం ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఉన్నదని, ఫిబ్రవరి నెలాఖరకు ఈ వసూళ్ళు అన్ని విభాగాల్లో 85 శాతంకు పెరగాలని అధికారులకు ఆదేశించారు. జోనల్ కమిషనర్లు పన్ను వసూళ్ళు తీరుపై ప్రతిరోజు దృష్టిసారించాలని, వారంలో ప్రతి శుక్రవారం రెవిన్యూ సిబ్బందితో సమావేశమై, మినిట్స్ కమిషనర్ వారికి సమర్పించాలని ఆదేశించారు. ఆవిధంగానే, షాపులు, కళ్యాణమండపం అద్దెలు మొదలగు రెవిన్యూ వసూలుపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఖాళీ జాగాల పన్ను మధింపు చేయడం, వసూలు చేయడంపై జోనల్ కమిషనర్లు అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వార్డు కార్యదర్శి (ప్లానింగ్) వారిని వారి ఏరియా పరిధిలోగల ఖాళీ స్థలాలను రెండురోజుల్లో గుర్తించి, వాటిని జోనల్ కమిషనర్లు ద్వారా వార్డు కార్యదర్శి (అడ్మిన్) వార్కి అందజేసి, ఖాళీ స్థలాల పన్నులు మధింపు చేసినది? లేనిది? చూసి, పన్నులు మధింపు చేయమని ఆదేశించారు. మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరించి, పన్ను వసూల్లు చేయాలని ఆదేశించారు. నీటిఛార్జిలు వసూలుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వసూలు వేగవంతం చేయాలని, ఫిబ్రవరి నాటికి 85 శాతం, మార్చి నెలాఖరునాటికి నూరు శాతం వసూలు చేయాలని, నీటిసరఫరా ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. వచ్చే వారం జరిగే సమావేశానికి అందరూ ఖచ్చితమైన సమాచారంతో హాజరవ్వాలని, అలసత్వం వహించే ఏ స్థాయి అధికారి అయిన, సిబ్బందిని అయిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు తమీమ్ అన్సారియా, సోమన్నారాయణ, సన్యాసిరావు, జాయింట్ డైరక్టరు (అమృత్) సత్యనారాయణ, డిప్యూటి కమిషనర్ (రెవిన్యూ) ఫణిరాం, నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీరు వేణుగోపాలరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జోనల్ కమిషనర్లు, రెవిన్యూ అధికారులు, ఛార్టెడ్ అకౌంటెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణతోనే అధిక దిగుబడి సాధ్యం

కోటవురట్ల : రైతులు సస్యరక్షణతోనే అధిక దిగు బడులు సాధించడం జరుగుతుందని మండల వ్యవ సాయశాఖ ఏఒ సోమశేఖర్ అన్నారు. గురువారం సుంకపూర్ గ్రామంలో పొలంబడి కార్య క్రమంలో నిర్వహించి ఆయన మాట్లా డారు. గ్రామంలో అధికంగా సాగు చేస్తున్న మినుము, పంటకు ప్రస్తుతం మారాకు మచ్చ పురుగు అధికంగా ఉంద న్నారు. నివార ణకు థయోడికార్బ్ అనే మందును లీటరు నీటిని రెండు గ్రామాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## ఈ నెల 8 న డిటిఎఫ్ ద్విదాశాబ్ది ఉత్సవాలు

అచ్యుతాపురం : ఈ నెల 8 న కర్నూలులో జరుగు డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ( డిటిఎఫ్) ద్విదాశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సంస్థ రాష్ట్ర కార్యదర్శి జి మధు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల క్రితం వృత్తి నిబద్ధత- సామాజిక బాధ్యత నినాదంతో డిటిఎఫ్ ఆవిర్భవించదన్నారు. విద్య ప్రవేటీకరణ ,కార్పొరేటీకరణ విదానాలు సమాజంలో విలువలు రాహిత్యం ,దిగజారుతున్న ప్రమాణాలకు నిదర్శనమన్నారు . ఇందుకు పరిష్కారంగా పాఠశాల విద్యలో కామన్ స్కూల్ విదానాన్ని ప్రవేశపెట్టాలని నినాదాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో డిటిఎఫ్ కృషి ఉందన్నారు .ఇటివల కేంద్ర చట్టాలు - పరిణామాలు, అభివృద్ధి- అధికార వికేంద్రీకరణ ,జాతీయవిద్యావిధానం - 2020, అనే అంశాలపై పలువురు మాట్లాడే ఈ ఉత్సవాలును విజయవంతం చేయాలన్నారు.

## పాస్‌పోర్టు పోయినది

నేను, ఈ దిగువ అడ్రస్‌లో నివశిస్తూ ఉన్నాను.
తే: 04-01-2020 దిన నేను ఆర్ఆర్‌వి.పురం నా యింటి వద్ద నుండి విశాఖపట్నం పాస్‌పోర్టు ఆఫీసునకు నా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యుండగా నా వాహనానికి ఉంచిన సర్టిఫికెట్ కవర్ బాజి జంక్షన్ వచ్చేసరికి పోయినది.
అందులో నా ఒరిజినల్ పాస్‌పోర్టు ఉన్నది.
కావున ఎవరికైనా నా పాస్‌పోర్టు దొరికిన యెడల దయచేసి ఈ దిగువ అడ్రస్‌నకు అందజేయగలరని కోరుతున్నాను.
పోయిన పాస్‌పోర్టు నెం: J 1286169

KASTURI SRINIVAS
S/o.(late) Ravi Prakash
# S-2, Simhagiri Residency,
RRV.Puram,
Visakhapatnam-5300029
Cell : 94910 49509



**అప్పీలు నోటీసు**

మహారాజశ్రీ విశాఖపట్నం 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.281/2018

సూరెడ్డి శ్రీనివాసు రి॥ బై GPA హోల్డరు
L.ఉమామహేశ్వరరావు ...అప్పిలెంటు
మరియు
గ్రీన్ ట్రీస్ గ్రూప్ హౌస్ అసోసియేషన్, మరి ఇద్దరు ...రెస్పాండెంట్లు
To,
రెస్పాండెంటు నెం:2 :-
2) శ్రీ P.V. రమణ S/o. లేటు సత్యనారాయణ
IInd ఫ్లోరు, S-2 ప్లాటు, D.No.6-310,
గౌతం నగర్, వేపగుంట, విశాఖపట్నం-47, A.P

తే 22-06-2018దీ గల శ్రీ భీమునిపట్నం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.88/2014 నెంబరు దావా తీర్పు మీద అప్పీలెంటు పై నెంబరు అప్పీలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు ఆక్షేపణలున్నయెడల వాయిదా నాడు **తే:28-02-2020దీన ఉదయం 10-30 గంటలకు** నీవు స్వయంగా గాని, లాయరుగారి ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరయి కోర్టు వారితో మనవి చేసు కోవలసినది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

శ్రీ.S.V.Ramana
Advocate
Visakhapatnam.
Cell : 9849400676

విశాఖపట్నం
06-02-2020


## అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

భీమునిపట్నం : స్థానిక 17వవార్డులో సామాజిక భవనంలో అంగన్వాడీ కేంద్రం ను ప్రారంభించారు. గతంలో తోటవీధిలో అంగ న్వాడీ కేంద్రం ఉండేది. ఇప్పుడు కమ్యూనిటీ హాల్ లో ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో 17,19,23 నాయకులు అప్పికొండ అప్పలనాయుడు,ఎం. లక్ష్మణరావు, కొండ రామ సూరప్పుడు, మొకర శంకర్, హరి, టీచర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ యూనివర్సిటీ
### విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నేడు డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుంది.

## కిరణ్ బేడీకి వినతుల వెల్లువ

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ రెండు రోజులపాటు పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం పరిపాలన అధికారి కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు స్థానిక పరిపాలన అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఓపెన్ హౌస్ ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్నారు సమస్యలను ప్రతి శు క్రవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు ఇచ్చేందుకుప్రభుత్వ ఉద్యోగులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు వారు పరిపాలన అధికారి కార్యా లయం కిరణ్ బేడీ కి అందించారు సత్వరమే సమస్యలు పరిష్క రించాలని ఆదికారుల సమక్షంలో సమీక్షించారు ఈకార్యక్రమంలో పరిపాలనా అధికారి శివ రాజ్ మీన ,మున్సిపల్ కమిషనర్ గౌరి సరోజ ,ప్రజా పనుల శాఖ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివ్ నాడార్‌లో ఎంబీఏ ప్రోగ్రాంకు అడ్మిషన్లు

విశాఖపట్నం : అగ్రగామి బహుళ విభాగ మరియు పరిశోధన కేంద్రిత శివ్ నాడార్ యూనివర్సిటీ నేడిక్కడ, జూలై నుంచి ప్రారంభమయ్యే 2020 బ్యాచ్ కు సంబంధించి ఎంబీఏ ప్రోగ్రామ్ లో ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించింది. ఈ స్కూల్ మేనేజ్ మెంట్ స్టడీస్ లో బ్యాచిలర్స్ మరియు డాక్టొరల్ ప్రోగ్రా మ్ లను కూడా అందిస్తోంది. ఆన్‌లైన్ కామన్ అప్లికేషన్ ఫామ్ ను అభ్యర్థులు 2020 ఫిబ్రవరి 15లో నింపాల్సి ఉంటుంది. ఈ సంద ర్భంగా స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంట్రప్రెన్యుయర్ షిప్ డైరెక్టర్ డాక్టర్ శుభ్రో సేన్ మాట్లాడుతూ, "విద్యార్థులు పరిశ్రమ సన్నద్ధంగా ఉండేలా మరియు నిరంతరం మారుతూ ఉండే డిజిటల్ ప్రపంచం సారథులుగా తీర్చిదిద్దేందుకు శివ్ నాడార్ యూని వర్సిటీ నిరంతరం క ృషి చేస్తోంది.

మేనేజ్ మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా అందించే మా అంతర్జాతీయ స్థాయి కరిక్యులమ్ ప్రముఖ ఫ్యాకల్టీచే రూపొందించబడింది.

విద్యార్థుల అభ్యసన అనుభూతిని గరిష్టం చేసేందుకు మరియు వారికి అంతర్జాతీయ ఎక్స్ పోజర్ ను అందించేందుకు ఇది తోడ్పడుతుంది." అని అన్నారు.

# ఈనెల 8న రాష్ట్రస్థాయి మేనేజ్‌మెంట్ మీట్

విశాఖసిటీ : ఆదిత్య బిజినెస్ స్కూల్, రేసపువాని పాలెం వారు ప్రస్థాన్ 2020, రాష్ట్రస్థాయి మేనేజ్‌మెంట్ మీట్‌ను రేపు తే.08-02-2020న ఆంధ్రా యూనివర్శిటీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో గల డా.వైవిఎస్.మూర్తి ఆడిటోరియంనందు నిర్వ హించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, గౌరవాధి దులుగా జె.గోపాలకృష్ణ, డిజిఎం-హెచ్‌ఆర్, జిందల్ స్టెయిన్‌లెస్ పాల్గొనున్నారు. రాష్ట్రంలోని వివిధ కాలేజీలు నుండి వచ్చే బిబిఏ విద్యార్థులకు హైర్ లింగ్స్ (హెచ్‌ఆర్), పేమాస్టర్స్ (ఫైనాన్స్), మార్కెటాడో (మార్కెటింగ్), పెర్సినోఫేమసో (మిసెస్, మిస్), ట్రివియాక్వెస్ట్ (బిజినెస్ క్విజ్), బ్యాక్ బెంచర్స్ మరియు యునీక్ సెల్ఫీ పోటీలు జరుగుతాయని, సుమారు 30(ముప్పై) కాలేజీలు పాల్గొననున్నాయని ఆదిత్య బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.కె.జగ దీశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణ దీపక్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.బి.ఇ.వి.ఎల్ నాయుడు పాల్గొనబోతున్నారు.

# చెత్తలో కలిసిపోయిన కోట్లాది రూ.ప్రజాధనం

- చెత్త సంపద కేంద్రాల ఊసెత్తని ప్రభుత్వం
- అలంకారప్రాయంగా షెడ్లు
- నిర్వీర్యమవుతున్న కేంద్ర ప్రభుత్వం పథకం
- వేతనాలు అందక గ్రీన్ అంబాసిడర్ల వెతలు




దేవరాపల్లి : గత ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో అట్టహాసంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలు మూలన పడ్డాయి . కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ కేంద్రాలు అలంకార ప్రాయంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం గొప్ప లక్ష్యంతో పెట్టిన ఈ పథకం నిర్వీర్యమవుతున్నట్లు కనిపిస్తుంది. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా నిర్మించిన గ్రీన్ అంబాసిడర్లు(ఉద్యోగులు) గత 10 నెలలుగా వేతనాలు అందక ఎదురుచూపులు చూస్తున్నారు. వీరికి వేతనాలు మంజూరు పై అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకపోవడంతో గ్రీన్ అంబాసిడర్ల పాలిట శాపంగా మారింది చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు (పారిశుద్ధ్య కార్మికులు) గ్రామాల్లోని ఇంటింట తడి, పొడి చెత్తను సేకరించి ఆయా గ్రామాల్లోని సంపద కేంద్రాలకు తరలించి, వర్మీ కంపోస్ట్ తయారు చేస్తారు.దీని ఉద్యేశం రైతు పండించిన పంటలకు ఈ కేంద్రాల ద్వారా తయారైన ఎరువును అందించాలని, అయితే అందులో పని చేసే ఉద్యోగులకు నెలల తరబడి వేతనాలు అందక పోవడంతో వారు ఆర్థికపరమైన ఇబ్బందులతో సతమతమవుతున్నారు. గ్రామ జనాభా ఆధారంగా ప్రతి వెయ్యి మందికి జనాభాకు ఒక గ్రీన్ అంబాసిడర్ గత ప్రభుత్వం హయాంలో నియమించారు. పూట గడవని పరిస్థితుల్లో ఉన్న వీరిని పట్టించుకునే వారే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవరాపల్లి మండలం లో 27 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 17 గ్రామ పంచాయితీ చెత్త సంపద కేంద్రాలు పూర్తిస్థాయిలో నిధులు వెచ్చించి అందంగా తీర్చిదిద్దారు.ఈ పథకానికి ఏడాది తిరగక ముందే మంగళం పడేసారు. ప్రస్తుతం ఈ కేంద్రాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో సాంకేతిక లోపమంటూ సంబంధిత అధికారులు చేతులెత్తిసారు .దీనితో ఈ చెత్త సంపద కేంద్రాలు మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు మంజూరుకు కనీసం మండల ప్రజా పరిషత్ అధికారులు చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం కనిపించలేదు. గత నెలలో దేవరాపల్లి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ను కలిసి తమ గోడును విన్నవించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విఫలమై నిరాశకు గురయ్యారు. తిరిగి వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తాయో, లేదో అన్నది వేచి చూడాల్సిందే.

ఈ విషయమే స్థానిక ఈ ఓ పి ఆర్ డి ఎం. రాధిక ను వివరణ కోరగా గ్రీన్ అంబాసిడర్ గా పనిచేసిన కాలంలో జీతాలు పెట్టాము. వీరికి 14వ ఆర్థిక ప్రణాళిక సంఘం నిధుల నుంచి జీతాలు ఇవ్వచ్చు, కానీ దీనికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. సాంకేతిక లోపం కారణంగా ఈ కేంద్రాల నిర్వహణ ఆగిపోయిందన్నారు.

# ముగ్గురు ముద్దాయిపై 3 కేసులు నమోదు

*నాటు సారాయి కాపునకుఉపయోగించే 5400 లీటర్ల బెల్లపు ఊట డ్రమ్ములతో సహా ధ్వంసం*



వాలంటీర్‌లు మహిళా పోలీసుల సమక్షంలో గ్రామస్తులందరితో గ్రామ సభలు నిర్వహించి సారాయి వలనకలిగే అనర్థాల గురించి వివరించి సారాయి నిర్మూలన గురించి. చర్చించడమైనది.

పెద్దాపురం : పెద్దాపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై కాకినాడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) వి.జయరాజ్ మరియు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కాకినాడ శ్రీ గౌరీశ్వర్ వారి ఆధ్వర్యంలో పెద్దాపురం ప్రొహిబిషన ఎక్సైజ్ ఇనస్పెక్టర్, సబ్ ఇనస్పెక్టర్ స్టేషన్ సిబ్బంది మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ESTF STF టీమ్ లు కాకి నాడ నార్త్ సౌత్ స్టేషన్ ల సబ్ ఇనస్పెక్టర్ లు వారి వారి సిబ్బందులతో కలసి, పెద్దాపురం మండలములలో మర్లావ కాండ్రకోట తూర్పుపాకలు గ్రామము లలో దాడుల నిర్వహించడమైనది.ఈ దాడుల్లో మర్లావ గ్రామంలో సారాయి కాపు నకు తయారు నకు నిల్వ ఉంచిన 5400 లీటర్ల బెల్లపు ఊటను స్వాధీనపరచుకుని నేరస్థలం నందే డ్రమ్ములతో సహా ధ్వంసం చేయడమైనది. సదరు బెల్లపు ఊటకు సంబం ధించిన సదరు నేరపుసొత్తుకు భాధ్యలైన ముగ్గురు వ్యక్తులు లైశెట్టి వీరబాబు, యాళ్ళదావీదు, లావేటి వీరబాబు అను ముగ్గురు వ్యక్తుల పై 3కేసులు నమోదు చేయడమైనది ఈ దాడుల్లో పెద్దాపురం స్టేషన్ ఎంఆర్‌కె.దాస్, కె.తాతారెడ్డి, వి.రామకృష్ణ, జి.మురళీ మోహనరావు,నరసింగరావు మరియు తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. సదరు అధికారులు అందరూ మర్లావ కాండ్రకోట గ్రామములలో పంచాయితీ సెక్రటరీ. విఆర్‌వో గ్రామ

### అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలముల్లోని
# ఇంటి ఆక్రమణల క్రమబద్ధీకరణ పథకం



పెద్దాపురం : పెద్దాపురం డివిజన్‌కు చెందిన వారందరికి తెలియజేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలముల్లోని ఇంటి ఆక్రమణల క్రమ బద్ధీకరణ పథకము క్రింద ప్రభుత్వ స్థలములలో ఇంటి ఆక్రమణలు కలవారిలో అల్పాదాయ వర్గముల వారికి మరియు అధికాదాయ వర్గములవారికి 300 చ.గ. స్థలము వరకు ప్రభుత్వ స్థలముల్లోని ఇంటి ఆక్రమణల క్రమబద్ధీకరణ చేయు నిమిత్తం జి.ఓ.ఎం.ఎస్. నెంబరు 463, రెవెన్యూ (అసైనుమెంట్ - 1) డిపార్టుమెంట్ తేదీ. 6.11.2019 నందు ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు ఉత్తర్వులు ప్రకారం ఎవరైనా ప్రభుత్వ స్థలముల్లోని ఇంటి ఆక్రమణలదారులు వున్నట్టిన సంబందిత ప్రొఫార్మా లో తహసిల్దారులకు/మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మీ సేవ సెంటరు నందు గాని, గ్రామ సచివాలయం లో కూడా సంబందిత ప్రొఫార్మా లో ఇవ్వ వచ్చును . సదరు దరఖాస్తులను వారు దర్యాప్తు జరిపి రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి ఆమో దము నిమిత్తం పంపెదరు.సదరు పథకము అమలు లోనికి వచ్చిన తేదీ. 6.11.2019. మరియు ది. 15.10.2019 వ తేదీ లోగా కల ఆక్రమణలు పరిగణన లోనికి తీసుకొనబడును.

1.అల్పాదాయ వర్గముల వారు దరఖాస్తు చేసుకొనినచో 100 చ.గ. వరకు క్రమబద్ధీకరణ చేయు నిమిత్తం ప్రభుత్వ ఫీజు రూ. 1.00 ( ఒక్క రూపాయి). 2.అల్పాదాయ వర్గముల వారు దరఖాస్తు చేసుకొనినచో 100- 300 చ.గ. వరకు క్రమబద్ధీకరణ చేయు నిమిత్తం ప్రస్తుతము వున్న మార్కెట్ విలువల ప్రకారం జిల్లా కలక్టరు వారు నిర్ణయించేదరు. 3.అధికాదాయ వర్గముల వారికి 0-300 చ గ వరకు క్రమబద్ధీకరణ చేయు నిమిత్తం ప్రస్తుతము వున్న మార్కెట్ విలువల ప్రకారం జిల్లా కలక్టరు వారు నిర్ణయించెదరు.

### అంగన్వాడీ కేంద్రంనకు కమ్యూనిటీ హాలు
## కేటాయింపునకు హర్షం

భీమునిపట్నం : 17వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రం నకు కమ్యూనిటీ హాలు కేటాయించినందుకు బిజెపి అర్బన్ అధ్యక్షులు సత్తరపు వాయునందనరావు హర్షం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా ఈ అంగన్వాడీ కేంద్రం ఇరుకు గదులలో సరైన వసతులు లేక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతనెల 27న ఆ కేంద్రం నిర్వహణ చూస్తే చాలా బాధ కలిగిందని తెలిపారు. ఇప్పటికీ ఈ అంగన్వాడీ కేంద్రంనకు మోక్షం కలిగిందని ఇందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజల కోసమే ప్రభుత్వం, అధికారులు : కిరణ్ బేడీ




యానాం : ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వ అధికారులు రాజ్యాంగబద్ధంగా పాటు పడాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ అన్నారు స్థానిక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆర్ట్స కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్‌జీవోలు డ్వాక్రా మహిళలతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి కిరణ్ బేడీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీరుస్తూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు అదేవిధంగా ప్రతి రోజు పరిపాలన అధికారి కార్యాలయంలో తాను ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ లో ఏ సమస్యనైనా ఫిర్యాదు చేయవచ్చని ప్రతి శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తాను లైవ్ లో ఉంటానని అన్నారు పోన్ ద్వారా, ఇమెయిల్ ద్వారా నైనా సంరదించవచ్చు అన్నారు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవటం వల్ల ఆరోగ్యమైన జీవితం దొరుకుతుందని అదేవిధంగా మన ఊరిని శుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరిపై ఉంద న్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అది రోహించి ఈ దేశానికి ఉపయోగపడే విధంగా ఆలోచించా లన్నారు మహిళలు కుటీర పరిశ్రమల ద్వారా అభివృద్ధి చెంది తమ తమ కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించి కావాలన్నారు ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శివరాజ్ మీనా, సీనియర్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారి రాహుల్ అల్వాల్, మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ ఎస్పీ భద్రాచలం, తమిళ్ దాసన్, విజయ కుమార్ ,గూటం శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సక్రమంగా చెల్లించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు ఎపిఎం గోవిందరావు

గొలుగొండ : తీసుకున్న రుణాలను డ్వాక్రా మహిళలు సక్రమంగా చెల్లించాలని వెలుగు ఏపిఎం గోవిందరావు అన్నారు. గురువారం గొలుగొండ వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమైక్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులంతా ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. వెలుగు ద్వారా సభ్యులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ సంఘాల సమావేశంలో సభ్యులందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కుమారి, కార్యదర్శి సత్యవతి, వెలుగు సిసిలు నాని, తల్లి బాబు, నాగేశ్వరరావు, నూకరాజులతో పాటు గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలకు 18వేల మందిని గుర్తింపు

నర్సీపట్నం ఆర్డీవో లక్ష్మీశివజ్యోతి



స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డీవో

గొలుగొండ : నర్సీపట్నం డివిజన్‌లో ఇళ్ల స్థలాల కోసం 18వేల మందిని గుర్తించినట్లు నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతి తెలి పారు. గురువారం మండలంలో వెంకటరామపురంలో లబ్ధిదారు లకు కేటాయించిన ఇళ్ల పట్టాల స్థలాన్ని ఆమె గురువారం పరిశీలిం చారు. ఇక్కడి స్థలంపై కొంత మంది అభ్యంతరం చెప్పడంతో తహశీల్దార్ వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించి సమస్య పరిష్కరించారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లా డుతూ లబ్ధిదారులకు 450 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటి వరకు 320 ఎకరాలను కేటాయించామని ఆమె తెలిపారు. మిగిలిన 130 ఎకరాల భూమిని త్వరలో గుర్తిస్తామన్నారు. అర్హులైన ప్రతీ లబ్ధిదారునికి ఉగాదికి ఇళ్ల స్థలాలు అందించే కార్యక్రమం చేపడ తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చిన్నబాబు, వీఆర్వో రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూమి కలిగి ఉన్న రైతులను ఆదుకోవాలి

**భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు**



భీమునిపట్నం : ల్యాండ్ పూలింగ్ పేరుతో సాగు చేసు కుంటున్న పంటపొలాలను అధికారులు బలవంతంగా లాక్కోవడం దారుణమని భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు తెలియజేసారు. చట్టాలను సంరక్షించి, పేదల పక్షాన నిలబడవలసిన అధికారులు ప్రభుత్వం తరపున దౌర్జన్యం, మోసం చేసి భయపెట్టి ఎన్నో ఏళ్లుగా సాగు చేసు కుంటున్న అసైన్డ్ మరియు ప్రభుత్వ భూములను దొడ్డిదారిన గ్రామసభలు నిర్వహించి లాక్కోవడం దారుణమైన చర్య అని, తాతలు దగ్గరనుండి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటూ బ్రతుకుచున్న ఈ నిర్వాసితులకు ఏమి సమాధానం చెప్తారని గంటా నూకరాజు ప్రశ్నించారు. 2019 జనవరి 4వ తేదీన విడు దల అయిన జి.ఓ. నెంబర్ 274 ప్రకారం అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను బలవంతంగా లాక్కోడం చట్టవ్యతిరేకమైన చర్య అని, ఈవిధంగా ఏ అధికారులైన ప్రవర్తిస్తే సంబందిత అధికారులపై న్యాయపరమైన చర్యలు తప్పవని చట్టం చెపు తుందని అయినా కొంతమంది అధికారులు బలవంతంగా భయ పెట్టి భూ సేకరణ చేస్తున్నారని గంటా నూకరాజు విమర్శించారు . రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా జి.ఓ. నెం. 72ని తీసుకొచ్చి ఇష్టాను సారంగా భూ సేకరణ చేస్తున్నారని.అత్యవసరం, అనివార్యం అనుకుంటే ల్యాండ్ పూలింగా ద్వారా భూ సేకరణ చేయువ చ్చుని, ఎకరాకు రెండున్నర రెట్లు పరిహారం సంబందిత రైతులకు ఇవ్వవలసి వస్తుందని గంటా నూకరాజు చెప్పారు అమరావతి రాజధాని కోసం అప్పటి ప్రభుత్వం భూసేకరణ చేసేటప్పుడు గ్రామ సభలు నిర్వహించి, రైతులకు ఎటువంటి పరిహారం ఇవ్వ బోతున్నామని చెప్పడం జరిగిందని, ఎస్.సి., ఎస్.టి., బి.సి. వర్గాల భూములను కొట్టేడానికే అర్జంటుగా జి.ఓ.నెం. 72ని వై.సి.పి. ప్రభుత్వం తెరమీదకు తెచ్చిందని, ఇప్పుడు ప్రభుత్వ పనితీరు అభివృద్ధిని పక్కనపెట్టి భూముల చుట్టూ తురుగు తుందని, ఈ తొమ్మిది నెలల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగక పోయినా విశాఖపట్నం జిల్లాలో ఉన్న భూముల సర్వేలు, ఎక్కడ ఏ భూములు ఉన్నాయో తెలుసుకున్నారని ఎద్దేవా చేశారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గత 20 - 30 సంవత్స రాలుగా సాగు చేసుకొని కుటుంబాలను పోషించు కుంటున్న అసైన్డ్ భూమి ఉన్న రైతులను ఆదుకోవాలని, అధి కారులు వీరిపై దృష్టి పెట్టాలని గంటా నూకరాజు సూచించారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు మారోజు సంజీవకుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానులకు మద్దతుగా మానవహారం



భీమునిపట్నం : ఆంధ్రప్రదేశ్ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా మూడు రాజ ధానులకు మద్దతుగా వైస్సార్సీపీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు ఆధ్వ ర్యంలో తగరపువలస జంక్షన్‌లో మానవహారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు కొయ్య. రామక్రిష్ణ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు. వెంకట్ రెడ్డి, జి.వి.రమణ, చిప్పాడ.వెంకటేష్, అక్రమాని. చినబాబు, యస్. నాగిరెడ్డి, ఎన్. రామిరెడ్డి, సి.హెచ్‌నర్సిరెడ్డి, యస్. శివారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటవీధి పరదేశిమాంబ విగ్రహ పున:ప్రతిష్ఠ

## పండుగ మహోత్సవం పోస్టరు ఆవిష్కరణ



ఉత్సవ పోస్టరును ఆవిష్కరిస్తున్న చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు

చోడవరం : చోడవరం పట్టణం కోటవీధి పి.ఎస్.పేట రోడ్డులో గల పరదేశిమాంబ అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్ట, పండుగ మహోత్సవ పోస్టరును చోడవరం మాజీ శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు ముడుసు గోవిందకోటవీధి యూత్‌తో కలసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరదేశిమాంబ అమ్మవారి ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నౌడు సుధ, బొబ్బిలి ఈశ్వరరావు, వేధుల శ్రీను, పిల్లి శేఖర్, రొంగలి నాయుడు, గండి కుమార్,గూనూరు గణేష్ కోటవీధి యూత్ తదితరులు పాల్గొన్నారు.

**నేటి నుంచి పరదేశమ్మ మహోత్సవాలు ప్రారంభం:**

ఈ నెల 7 శుక్రవారం(నేటి) నుండి కోటవీధి పరదేశిమాంబ ఉత్సవాలు ప్రారంభించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ముడుసు గోవింద, కోటవీధి యూత్ సభ్యులు తెలిపారు. 7న శుక్రవారం సాయంత్రం పసిడి కలశం ఊరేగింపు, అనంతరం విఘ్నేశ్వరస్వామి పూజతో ఆలయ ప్రతిష్ట పూజ మహోత్సవం,8 శనివారం ఉదయం 6.30 నుంచి 11.24 నిమిషాల వరకు అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట, మధ్యాహ్నం భారీ అన్న దానం, అనంతరం జిల్లా స్థాయి ఎడ్లబండి పరుగు పందాలు ఉంటాయన్నారు.

విజేతలకు వరుసగా 10వేలు, 8వేలు, 6 వేలు, 5వేలు, 4వేలు, 3వేలు, 2వేలు, 1500, వెయ్యి రూపాయలు నగదు బహుమతులు ఉంటాయన్నారు. అలాగే 9 ఆదివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, 10న అమ్మవారి పుట్టుక పాట, 11న మంగళవారం అమ్మవారి పండుగ సందర్భంగా సాయంత్రం నుంచి వివిధ నేట వేషములు, డ్యాన్స్ బేబి డ్యాన్స్ ప్రోగ్రాములు ఉంటా యని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోటవీధి యూత్ సభ్యులు కోరారు.

# ఎన్నికల బూత్‌ల పరిశీలన



కంచరపాలెం: జివియంసి 40 వ వార్డు పరిధిలో ఉన్న పలు ఎన్నికల బూత్ లను సహయక ఎన్నికల రిటానింగ్ అదికారి ఈశ్వరావు గురువారం ఉదయం పరిశీలించారు. ఈ మేరకు నరేంద్ర నగర్ వద్ద నున్న గ్రామ సచివాలయం కార్యలయంలో ఉన్న ఎన్నికల బూత్ ను పరిశీలించిన ఆయన బూత్ లో మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. ఎన్నికల బూత్‌ల పరిశీలన అనంతరం నివేది కను జాతీయ ఎన్నికల అదికారులకు నివేదిక అంద జేస్తామని తెలియజేశారు.

# భాష్యం పాఠశాలలో విద్యార్థులపై దండనలు విచారకరం

## చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం



విశాఖపట్నం : అనకాపల్లి రైల్వేస్టేషన్ దగ్గరలో గల భాష్యం పాఠశాలలో ఇటీవల విద్యార్థులపై హెడ్‌మాస్టర్ శేషగిరిరావు దండన పేరుతో పైశాచికంగా, తీవ్రంగా దెబ్బలు కొడుతున్న వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోపై ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం, జిల్లా అధ్యక్షుడు డా.బొడ్డేపల్లి సురేష్, కార్యదర్శులు, సౌజన్య, డా.కె.జగ్గారావుల ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు గురువారం పాఠశాలను సందర్శించారు. అనంతరం దండనకు గురైన విద్యార్థుల నుండి పాఠశాల ఇతర తరగతుల విద్యార్థులు, ప్రధానో పాధ్యాయుడు నుండి సమాచారాన్ని రాబట్టారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం మాట్లాడుతూ అధిక మార్కులు సాధించాలని, ఒత్తిడి, దండనలు, తల్లిదండ్రులు క్రమశిక్షణ పేరుతో కావాలనే పాఠశాలల ఉపాధ్యాయులపై వింతపోకడల ఒత్తిడిని తీసుకొచ్చే విధంగా దండనలు చేయడం బాలల హక్కులకు పూర్తి విఘాతమేనన్నారు. ఫోరం దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకు వెళతామన్నారు.

సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారంగా చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టమన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదుకు వెనుకడుగు వేయబోమన్నారు. భవిష్యత్‌లో విశాఖ జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టప్రకారం చర్యలకు సిద్ధమన్నారు.

# వర్సిటీలో పరిశోధనలకు ప్రాధాన్యం

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**



ఆచార్య వైశంపాయన్‌ను సత్కరిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పరిశోధన రంగానికి పెద్దపీట వేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఝాన్సీలోని బుందేల్ఖండ్ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య జె.వి వైశంపాయన్ ఏయూను సందర్శించి, ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా వర్సిటీలో జరుగుతున్న అభివృద్ధి, ప్రగతిని వీసీ వివరించారు. అనంతరం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం యూజీసీ సాప్ సిఏఎస్ 2 పథకంపై సమీక్షించారు. వర్సిటీలో ఈ పథకం అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఇటువంటి విశ్వవిద్యా లయాలకు మరిన్ని నిధులు, ప్రోత్సాహం అందించడం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. తద్వారా నాణ్యమైన, నవ్యత కలిగిన పరిశోధనలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్య నారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పరిశోధన విభాగం డీన్ ఏ.భుజంగ రావు, ఆచార్య కె.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య వైశంపాయన్‌ను ఏయూ వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

## కిరణ్ బేడి పర్యటనపై

## మంత్రి మల్లాడితో పాటు తన వర్గీయులు నిరసనల వెల్లువ



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం యానాంలో పర్య టించారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం వద్ద పోలీసుల నుండి కిరణ్ బేడీ గౌరవ వందనం స్వీకరించారు అనంతపురం ప్రజలు, నాయకులు మహిళలు, కార్యకర్తలు బారీ ఎత్తున తరలివచ్చి నల్లరంగు దుస్తులు, బుడగలు, గొడుగు లతో నిరసనలు వెల్లువెత్తారు. స్థానిక జేండా స్థంభం వద్ద కిరణ్ బేడీ మీడియా తో మాట్లాడారు ప్రతి మూడు నెలల కి యానాం లో పర్యిటింస్తానని అన్న మాట ప్రకారం మళ్ళీ వచ్చాను అన్నారు. యానం నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పరిష్క రించాలంటూ నినాదాలు చేశారు ప్రజలకు తినడానికి తిండి లేక ప్రతినెల రేషన్ దుకాణాల ద్వారా అందించే 20 కేజీల బియ్యాన్ని అందించకుండా మత్స్యకారులకు అందించ వలసిన gspc పరిహారం అందించకుండా ఇసుక తవ్వకాలకు అనుమతులు లేకుండా , ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి ,జిఫ్ మెర్ అసుపత్రి ,ఆయుష్ ఆసుపత్రి ,ఠాగూర్ కల్చర్ సెంటర్ ,వరద పరిరక్షణ కాంక్రీటు వాల్ ,తదితర అభివృద్ధికి సహకరించకుండా పర్యటన సరికాదంటూ ప్లాకారుడులతో నినాదాలు చేశారు అయితే మల్లాడి కృష్ణారావు యానం అభి వృద్ధికి సహకరిస్తే స్వాగతిస్తామని లేకుంటే ప్రతిఘటిస్తామని ప్రస్తావించిన విషయం విదితమే ఈ మేరకు మంత్రి మల్లాడి తో పాటు నాయకులు ప్రజలు మహిళలు యువకులు అభిమానులు కార్యకర్తలు నిరసనలు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నిధులతో రైతులకు సదుపాయాల కల్పన

**- డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.సుబ్బారావు**

**- అగ్రికల్చర్ మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ పథకంపై వర్క్‌షాప్**




విజయనగరం : కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం ద్వారా జిల్లాలోని రైతులకు సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె.సుబ్బారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్రికల్చర్ మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ పథకంపై నాబార్డు ఆధ్వర్యంలో స్థానికంగా ఒక హెటల్‌లో గురువారం వర్క్‌షాపును నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న పిడి సుబ్బారావు మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో ఉన్న మహిళా స్వయం శక్తి సంఘాలు, రైతు సంఘాలను చైతన్య పరిచి, అందుబాటులో ఉన్ననిధులను వినియోగించుకొనేలా చేస్తామన్నారు. ముఖ్యంగా వీరి ద్వారా రైతులకు గోదాముల సౌకర్యాన్ని కల్పిం చేందుకు కృషి చేస్తామన్నారు. స్వయం శక్తి సంఘాల ద్వారా ప్రతి ఏటా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, గ్రామైక్య సంఘాల ద్వారా గొడౌన్లను నిర్మిస్తే ఈ సంఘాలకు మరింత ప్రయోజకరంగా ఉంటుందని చెప్పారు. అంతకుముందు నాబార్డు ఎజిఎం పి.హరీష్ మాట్లాడుతూ అగ్రికల్చర్ మార్కెటింగ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ పథకం రెండేళ్లక్రితం ప్రారంభమయ్యిందని చెప్పారు. పథకానికి సంబంధించిన సమగ్ర అంశాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈపథకం ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసేందుకు, మార్కెటింగ్ చేసేందుకు పలు వసతులను కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ఈపథకం క్రింద రైతులు వ్యక్తిగతంగా గానీ, సంఘాలుగా గానీ లేదా ప్రభుత్వ అనుబంధ సంస్థలు గానీ, తాము రూపొందించిన ప్రాజెక్టులను బట్టి రుణాలను పొందవచ్చని, 33 శాతం వరకూ సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. రైతు ఉత్పత్తి సంఘాలు, బ్యాంకులు, సహకార సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు దీనిని వినియోగించుకొని, రైతులకు మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ పథకానికి ఈ ఏడాది మార్చి వరకూ మాత్రమే గడువు ఉందని, అందువల్ల లబ్దిదారులు వీలైనంత త్వరగా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. రైతులసందేహాలను నివృత్తి చేశారు. మార్కెటింగ్ ఎడి శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసేందుకు తగిన వసతులు లేవన్నారు. ప్రతిఏటా సుమారు 4లక్షల టన్నుల ధాన్యాన్ని నిల్వ చేయాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 2 లక్షల టన్నులు నిల్వ చేయడానికి మాత్రమే సదుపాయం ఉందన్నారు. అందుకే తమ శాఖ ఈ కొరతను అధిగమించేందుకు 1.5లక్షల టన్నులను నిల్వచేసేందుకు 77 గోదాముల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అయినప్పటికీ ఇంకా గోదాములను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన పథకాల్లో కేవలం 30 శాతాన్ని మాత్రమే మన జిల్లా వినియోగించుకుంటోందని చెప్పారు. మిగిలిన నిధులు వృధాగా వెనక్కు మళ్లిపోతున్నాయని అన్నారు. అర్హత గలిగిన ప్రతీ వ్యక్తికీ, సంస్థకూ తాము సహకరిస్తామని, బ్యాంకుల నుంచి రుణాలను ఇప్పిస్తామని, ఈఅవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈవర్క్‌షాపులో ఆత్మ పిడి కె.లక్ష్మణరావు, ఎపిఎంఐపి పిడి పాండురంగారావు, డిసిసిబి సిఇఓ జనార్ధన్, డాట్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ లక్ష్మణరావు, డిఆర్‌డిఏ ఎపిడి మురళితో పాటు వివిధ బ్యాంకులు, ప్రభుత్వ అనుబంధ సంస్థలు, ప్రభుత్వ శాఖలు, రైతు ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక: ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం నుంచి 50వ వార్డు వికాష్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, ఈ శిభిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైకాపా నాయకులు దొడ్డిరమణ కోరారు. ఈ సంధర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోడపత్రికను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజవాక ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి శిభిరాల వలన రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నిర్వాహకులు దొడ్డిరమణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ వైద్యశిభిరంలో రక్తపోటు, మధుమేహం, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సమస్యలు, కంటిపరీక్షలు, తదితర వైద్యసేవలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ శిభిరంలో పలు ఆసుపత్రులకు చెందిన వైద్య నిపుణులు పాల్గొంటారని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓలేటి నూకరాజు, రెడ్డి, మంత్రిమంజుల, గిరిజాల రాజు, బొత్సవాసు తదితరులు పాల్గొన్నారు.

# ఒక రాజధాని వద్దు -మూడు రాజధానులు ముద్దు

## రాష్ట్ర అభివృద్ధికి పరిపాలన వికేంద్రీకరణ

### డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ )



అచ్యుతాపురం : రాష్ట్రం వేగంగా అభివృద్ది చెందాలంటే పరిపాలన వికేంద్రీకరణ జరగాలని డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ ) అన్నారు.

యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ఆదేశాలు మేరకు పార్టీ యువజన విభాగాల ఆద్వర్యంలో గురువారం అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఒక రాజధాని వద్దు -మూడు రాజధానులు ముద్దు అనే నినాదంతో ఎర్పాటు చేసిన కార్యాక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ది చెందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు నిర్ణయం తీసుకున్నారన్నారు .ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు ( రాము ) , నర్మాల కుమార్ , ద్వారపురెడ్డి బాబ్జి, డిఎస్ఎన్ రాజు ( బుజ్జి) , కోన బుజ్జి , అధిక సంఖ్యాలో నియోజకవర్గంలో నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమాన స్పంద స్థితిలో యువకుని ఆత్మహత్య



కంచరపాలెం: మురళీనగర్ ఎన్జీఓస్ కోలని వైభవ వెంకటేశ్వర ఆలయం సమీపంలో ఒక ఇంట్లో ఉరి వేసుకోని అనుమాన స్పంద స్థితిలో యువకుడు అత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి సంబందించి కంచరపాలెం పోలీసు లు మృతుని కుటింబీకులు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. జీవీఎంసీ 40 వ వార్డు పరిది హుస్సేన్ నగర్ వద్ద నివాసముంటున్న విరిత్ రోహిత్ ( 22 ) పంజాబ్ లో బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. ఈక్రమంలో పేస్ బుక్ ద్వరా పరిచయమైనా దొండపర్తి ప్రాంతానికి చెందిన యువతి తో ప్రేమలో పడ్డాడు. వీరి ప్రేమ వ్యవహారం పెద్ద లకు తెలియడంతో ఉద్యోగం వచ్చి స్థిరపడిన తరువాత పెళ్లి చేస్తామని రోహిత్ నచ్చుజెప్పారు. దింతో రోహిత్ గత కొంత కాలంగా మురళీనగర్ ఎన్జీఓస్ కోలని వద్ద ఒక ఇల్లు అద్దెకు తీసుకొని యువతి తో ఉంటున్నాడు. ప్రస్తుతం రోహిత్ ఉద్యోగ ప్రయత్నంతో ఉండగా యువతి నగరంలో ఒక ప్రయివేట్ సంస్థలో పైనిచేస్తుంది . ఈక్రమంలో మురళీనగర్ ఎన్జీఓస్ కోలని వద్ద అద్దెకు ఉంటున్న గదిలో గురువారం మద్యాహ్నం యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సమాచారం అందుకున్న కంచరపాలెం ఎస్ .ఐ లోకేష్ ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల వద్ద వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని కేజి .హెచ్ కు తరలించారు. అనుమాన స్పంద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు కంచరపాలెం సి.ఐ కృష్ణరావు తెలియజేసారు.

# పిల్లల లక్ష్యసాధనకు తల్లిదండ్రుల సహకరించాలి




సింధియా/ములగాడ: పిల్లలను తల్లిదండ్రులు ప్రేమించడం, ఆదరించడంతో పాటు వారి లక్ష్యసాధనలో సహకరించాలని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ పేర్కొన్నారు.

మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రికళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన డిగ్రీ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రుల కోర్కెలను పిల్లలపై రుద్దకూడదని, చిన్న వయస్సులో వివాహాలు చేసి వారి భవిష్యత్తును నాశినం చేయకూడదని సూచించారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు మంచి బుద్ధి, ఆరోగ్యం, విద్య ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. కళాశాలలో జరిగే క్యాంపస్ ఉద్యోగాల గురించి, వ్యక్తిత్వవికాశం గురించి కళాశాల ఎలా దోహద పడుతుందో అని బి.శాంతి, శ్రీనినవాసరావులు వివరించారు. అనంతరం క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను వారి తల్లిదండ్రులను అభినందించారు.విద్యార్థినులు ఆలపించిన గీతాలు పలువరుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆశ, వై.అనసూయాదేవి, లలిత, స్వర్ణ, బి.పి.రాజు, లావణ్య దివ్యజ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాజధానుల ఏర్పాటుపై తెదేపా తప్పుడు ప్రచారం మానుకోవాలి




గాజువాక: పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఏపీలో మూడు రాజధానుల ఏర్పాటు చేస్తున్న వైకాపా ప్రభుత్వంపై తెదేపా తప్పుడు ప్రచారం మానుకోవాలని గాజువాక వైకాపా ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి పేర్కొన్నారు. విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలంటూ విద్యార్థి గురుకుల విభాగం ఆధ్వర్యంలో గురువారం గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన మానవ హారానికి వైకాపా శ్రేణులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కావాలని అన్నారు. భవిష్యత్తు తరాలకు అనుకూలంగా, న్యాయమైన, పారదర్శకమైన పాలనతో సంచలన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా అమలకు త్వరితగతిన చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌కు కృతజ్ఞతలను తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సత్వరం అమలు చేయడం జరుగుతుందని, అయితే రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి తీసుకుంటున్న చొరవ తెదేపాకు మింగుడు పడడంలేదని దుయ్యబెట్టారు. పరిపాలన రాజధానిగా విశాఖ ఏర్పాటు అయితే ఉత్తరాంధ్ర అన్ని విధాలుగా ముందుకువెళుతుందని అన్నారు. దీనికి మనమందరం మద్దతు తెలపవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తిప్పలదేవన్, మంత్రిరాజశేఖర్, కేబుల్‌మూర్తి, దొడ్డిరమణ, రాజానరామారావు, రెడ్డిజగన్నాధం, రోజారాణి, పల్లాచినతల్లి, ఈగలపాటి యువశ్రీ, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రియల్‌మి సి 3' ఆవిష్కరణ

విశాఖపట్నం : వేగంగా అభివ ృద్ధి చెందుతున్న స్మార్ట్ఫోన్ బ్రాండ్ అయిన రియల్‌మి , అత్యంత శక్తివంతమైన ఎంట్రీ లెవల్ స్మార్ట్ఫోన్ అయిన 'ఎంటర్టైన్మెంట్ కా సూపర్ స్టార్' - రియల్‌మి సి3 ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది . రియల్‌మి సి3 రియల్‌మి యొక్క ఎంట్రీ లెవల్ ఆల్ రౌండర్ సి సిరీస్ స్మార్ట్ఫోన్లకు అదనంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 10.2 మిలియన్ల అమ్మకాలతో అద్భుతమైన స్పందనను అందుకున్నాయి. పనితీరు, బ్యాటరీ, ప్రదర్శన మరియు కెమెరా - 4 కీలక రంగాలలో రియల్‌మి సి3 సూపర్ స్టార్.

# గాధాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కెవిఅర్



పరవాడ: పరవాడ మండలము తాణాం గ్రామంలో గురువారము గాధాలమ్మ తల్లి పండుగ అంగరంఘవైభవంగా జరిగింది. వేకువ జామునుండి భక్తులు అందరూ అమ్మవారిని దర్శించుకోని పూజలు చేసారు.

ముందుగా అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీవైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ , రొంగల అప్పారావు (ఎల్ ఐసి ) ,కన్నూరు యువసేన సభ్యులు అమ్మ వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసారు. ఈకార్యక్రమంలో అదిక సంఖ్యలో ప్రజలు తథితర్లు పాల్గొన్నారు.

# ఉక్కుకార్మికుల సమస్యలపై రాజీలేని పోరు



గాజువాక: స్టీల్‌ప్లాంట్ కార్మికులు సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సెంట్రల్ స్టోర్స్ వద్ద గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ఇంటక్ ముందుకు పోతుందని అన్నారు.

ఇంటక్ హయంలో కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు కల్పించామని ప్రస్తుత గుర్తింపు యూనియన్ కార్మిక ప్రయోజనాలను పట్టించకోవడం లేదన్నారు. సమస్య ఏదైనప్పటికీ స్టీల్‌ప్లాంట్‌లో పోరాటాలు చేసింది ఇంటక్ మాత్రమేనన్నారు. కార్మికుల వేతన ఒప్పంద చర్యలు తక్షణమే ప్రారంభించాలని, హెచ్ఆర్ఏ సమస్య పరిష్కరించాలన్నారు. ఆయా విభాగాల్లో కార్మికులు సంఖ్య తక్కువగా ఉందని శాశ్వత ఉద్యోగులను నియమించాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికులకు భద్రత కల్పించేందుకు యాజమాన్యం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు గంధం వెంకటరావు, రఫీ, ఎల్వి రమణయ్య, ఆర్.జగదీష్‌కుమార్, వేణువర్మ, రామారావు, ఎం.ఈశ్వరరావు, సుబ్బయ్య, ఎల్.వి.రమణ,సింహాచలం, వెంకటరావు, దేముడు, కె.రవి, గంగవరం గోపి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలకు రేషన్ కార్డుల వివరాలు



భీమునిపట్నం: భీమిలి జోనల్ కార్యాల యంలో గురువారం పౌరసరఫరాల శాఖ కు సంబంధించిన ఆసిస్టెంట్ సప్లై ఆఫీసర్ మధుసూదన్ ఆధ్వర్యంలో రేషన్ డిపో డీలర్లు ద్వారా భీమిలీ జోన్ పరిధిలో గల ఆయా సచివాలయాల పరిధిలో రేషన్ కార్డు వినియగాదారుల జాబితాను వారికి అప్పగించే ప్రక్రియను ప్రారంభించారు. కాగా ప్రస్తుతం రేషన్ కార్డులు ఒక క్రమ పద్దతిలో లేకుండా ఉండడం వలన ఇబ్బందికర పరిస్థితి గా మారింది దీనిని సరిచేయడానికి జాబితాను క్రమ పద్దతిలో సిద్ధం చేసి ఆయా సచివాలాయలకు అందిస్తారు. ఈ కార్యక్రమంలో భీమిలీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ దువ్వి.రామకృష్ణ, రేషన్ డిపో డీలర్లు ప్రగడ చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఏడు తులాల బంగారం చోరి

భీమునిపట్నం : భీమిలి జోన్ పరిధిలో ఉన్న చిల్లపేట గ్రామం లో గురువారం తెల్లవారి ఒక ఇంటిలో ఏడు తుళాలు బంగారం చోరి జరిగింది. తెల్లవారి నాలుగు గంటలకు చిల్ల అప్పారావు (65) లేచి వాకింగ్ వెళ్ళగానే గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి దూరి బీరువాలో ఉన్న ఏడు తులాల బంగారం ని చోరీ చేశారు. అప్పారావు ఉదయం లేచి తలుపు దగ్గరకు పెట్టి వాకింగ్ వెళ్లిన విషయం గమనించిన వారు ఇంటిలో దూరి బీరువాలో ఉన్న బంగారాన్ని చోరీ చేశారు. బీమిలి పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సత్యదేవుని సన్నిధిలో ప్రారంభమైన భగవద్గీత పారాయణ శిక్షణా తరగతులు




అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పారాయణ శిక్షణా తరగతులను ఆలయ ప్రాంగణంలో రామాలయం కు ఎదురుగా ఉన్న కళా వేదిక నందు దేవస్థానం ఈవో త్రినాధరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు.ఈ భగవద్గీత పారాయణ శిక్షణా తరగతులను దేవస్థానం సంస్కృత పాఠశాల విద్యార్థులకు,వేద పాఠశాల విద్యార్థులకు గీతా సారాంశాన్ని అధ్యాపకులు,అర్చకులు వివరించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి.త్రినాధరావు మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు మేరకు వారానికి రెండు రోజులు భగవద్గీత పారాయణ శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

# చంద్రబాబును తుగ్లక్‌గా ప్రజలే తీర్చిచ్చారు: సజ్జల



తాడేపల్లి : ప్రజలు తిరస్కరించినా చంద్రబాబు నాయుడులో మార్పు రాలేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించారన్నారు. రైతుల పేరుతో టీడీపీ కార్యకర్తలు హడావిడి చేస్తున్నారని, రాజధాని ఏర్పాటు విషయంలో చంద్రబాబు అడ్డగోలు నిర్ణయం తీసుకున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరి అభిప్రాయం తీసుకోకుండా ఇదే రాజధాని అని నిర్ణయించేశారని మండిపడ్డారు. ఓ వర్గం మీడియా చంద్రబాబును మోస్తోందని ధ్వజమెత్తారు.


***లోకేష్‌ను తిరస్కరించారు***

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు కరుడుగట్టిన మానసిక రోగిలా ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంపై లెక్కలేని తనంతో ఆయన వ్యవహార శైలి ఉంది. ప్రజలు తిరస్కరించినా చంద్రబాబులో మార్పు రాలేదు. కేసులకు భయపడి రాత్రికి రాత్రే హైదరాబాద్ విడిచి పారిపోయి వచ్చేశారు. చస్ర్తద్రబాబు తుగ్లక్‌గా ప్రజలే తీర్పు ఇచ్చారు. ప్రజల్లో నమ్మకం కల్పించుకుంటే ఆయనను ప్రజలు ఎందుకు తిరస్కరిస్తారు? అయినా చంద్రబాబుకు బుద్ధి రాలేదు. ఏదో ఒక సాకుతో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే లెక్కలేకుండా పోయింది. రాజధాని ఏర్పాటు విషయంలో కూడా చంద్రబాబు అడ్డగోలుగా నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు చెప్పే క్యాపిటల్ ప్రాంతంలోనే లోకేష్‌ను ప్రజలు తిరస్కరించారు.

***ఎకరం రూ.15 కోట్లకు ఎందుకు కొనాలి?***

రాజధాని ఎక్కడ ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వం హక్కా...కాదా? ప్రభుత్వానికి హక్కు లేకపోతే చంద్రబాబు ఎలా నిర్ణయించారు? లక్షకోట్లు ఖర్చు చేస్తే తప్ప...మౌలిక వసతులు కల్పించలేం. వికేంద్రీకరణ ఎందుకు చేస్తున్నారో సీఎం వైఎస్ జగన్ స్పష్టంగా చెప్పారు. అభివృద్ధి చెందిన విశాఖను పరిపాలనా రాజధానిగా ఏర్పాటు చేయాలనుకున్నారు. చట్టసభల రాజధానిగా అమరావతిని కొనసాగిస్తామని సీఎం చెప్పారు. న్యాయ రాజధానిగా కర్నూలును ఏర్పాటు చేస్తే రాయలసీమ అభివృద్ధికి దోహదపడుతుంది. మూడు ప్రాంతాలకి సమన్యాయం చేయాలనే సీఎం ఆలోచన. వికేంద్రీకరణ వల్ల అమరావతి రైతులు నష్టపోకూడదనే కౌలును పదేళ్ల నుంచి 15 ఏళ్లకు పెంచారు. రైతు కూలీలకు కూడా రూ.2500 నుంచి రూ.5వేలకు పెంచారు. బినామీల భూముల ధరలు పెంచేందుకు చంద్రబాబు ప్రయత్నించారు. ఎకరం రూ.15 కోట్లకు ఎందుకు కొనాలో తెలియని పరిస్థితి.





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప సభాపతి కోన రఘుపతి గురువారం ఉదయం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. శ్రీ శారద స్వరూప రాజశ్యామల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం జగద్గురు శంకరాచార్య సాంప్రదాయ విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఆశీస్సులు గైకొన్నారు. ఇటీవల ముగిసిన పీఠం వార్షికోత్సవాల నేపథ్యంలో మర్యాద పూర్వకంగా స్వామిజీని కలవడానికే విశాఖపట్నం విచ్చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వి.యమ్. ఆర్.డి.ఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ విచ్చేశారు.

### వాహనం వెనుక కూర్చున్నవారూ
## హెల్మెట్ తప్పక ధరించాలి

విశాఖ సిటీ : 2019 సంవత్సరంలో రోడ్డు ప్రమాదములలో మోటార్ సైకిల్ పై వెనుక కూర్చున్న పిలియన్ రైడర్ హెల్మెట్ ధరించ కుండా ఉండటం వలన మోటార్ సైకిల్ ప్రమాదములు అవటం కారణంగా తలకు కల్గిన బలమైన గాయముల వలన 2019 సంవత్సరంలో 11 కేసులు నమోదు అయ్యాయి, ఇందులో ఐదుగురు పిలియన్ రైడర్స్ తమ ప్రాణములను కోల్పోయినారు, ఆరుగురు పిలియన్ రైడర్స్ గాయాలపాలయ్యారు. కావునా మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్నప్పుడు మోటార్ సైకిల్ నడిపే వారు మరియు వేనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెనని విశాఖపట్నం ట్రాఫిక్ పోలీసు వారు కోరుచున్నారు. అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ విభాగం, విశాఖపట్నం సిటీ వారు ట్రాఫిక్ సిబ్బంది యావన్మందిని, మోటార్ సైకిల్ నడిపేవారు మరియు పిలియన్ రైడర్ హెల్మెట్ ధరించడం వలన కలుగు ప్రయోజనాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించమని కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల వినూత్న కార్యక్రమం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు విశాఖ నగర పరిధిలోని వివిధ పాఠశాలలో చేపడుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా గురువారం వినూత్న పంథాలో కార్యక్రమాన్ని నిర్వహించారు. తాము దత్తతకు స్వీకరించిన ఆనందపురంలోని తర్లువాడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు ఆసక్తి, విజ్ఞానం పంచే విధంగా పాఠశాల గోడలపై పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పెయింటింగ్‌లతో పాటు రంగు రంగుల విజ్ఞానదాయకమైన బొమ్మలను చిత్రించారు. అలాగే పాఠశాల విద్యార్ధులకు పేపర్‌తో వివిధ రకాల బొమ్మలను ఏవిధంగా తయారు చేయవచ్చో శిక్షణ ఇచ్చారు. వ్యర్ధ పదార్ధాలతో పాఠశాల ఆవరణంలో సైకిల్ స్టాండ్, చిన్న కుర్చీలను రూపొందించారు.

ఆడ పిల్లలు యుక్త వయస్సులో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. విద్యార్ధులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.

వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ కె.మోహన్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మానవ సంబంధాల ప్రాధాన్యతను అర్ధం చేసుకోవాలన్నారు. ఏ రంగంలో ఉన్నా సమాజం పట్ల బాధ్యతను మరవకూడదన్నారు. గీతం విద్యార్ధులు పాఠశాలలను దత్తతకు స్వీకరించి నిరంతర కార్యక్రమాల ద్వారా విద్యార్ధులలో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు.

కార్యక్రమంలో గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.హేమ, 100 మందికి పైగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రోజంతా పాఠశాల విద్యార్ధులతో గడిపి వారికి వివిధ పోటీలను నిర్వహించారు.

# గోఆధారిత ప్రకృతి (ఆర్గానిక్) పంటల మేళా




విశాఖపట్నం : గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు విశాఖ నగరం ఎంవిపి కాలనీలోని ఏఎస్ రాజా గ్రౌండ్‌లో ప్రకృతి పంటల మేళాకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఆర్గానిక్ మేళా పేరిట జరిగే ఈ మూడు రోజుల రైతు ఉత్సవంలో రాష్ట్ర మంత్రులు, సంబంధిత శాఖల అధికారులు శాస్త్రవేత్తలు నిపుణులతో పాటు వేల సంఖ్యలో రైతులు పాల్గొంటారు. వుడా ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ దీనిని శుక్రవారం ఉదయం పది గంటలకు ప్రారంభిస్తారు. ఇందులో భాగంగా 100 స్టాల్స్‌తో రైతు ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుంది. 7 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మేళా ఈ నెల 9వ తేదీ రాత్రి పది గంటల వరకు కొనసాగుతుంది. ఇందులో భాగంగా ఏడో తేదీ ఉదయం వేలాది మంది రైతులతో రైతు సమ్మేళనం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఆయా రంగాల పంటల్లో నిపుణులైన శాస్త్రవేత్తలు అధికారులు సూచనలు సలహాలు ఇస్తారు. సాయంత్రం రైతులు, సేవా సంస్థల ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయంలో తమ అనుభవాలను వివరిస్తారు. రెండవ రోజు ఎనిమిదో తేదీన మేడలపై కూరగాయలు ఆకుకూరలు పూల మొక్కలు పండించుకునే అంశాలకు సంబంధించిన మిద్దెతోట సదస్సు ఉంటుంది. గత 20 సంవత్సరాలుగా మిద్దె తోటల సాగు చేస్తున్న పలువురు నిపుణులు ఇందులో పాల్గొంటారు. మిద్దె తోటకి

### విశాఖ వేదికగా మూడు రోజుల రైతు ఉత్సవం
#### పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు, సంబంధిత శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులు

అవసరమైన పనిముట్లు, ఎరువు తయారీ విత్తనాల ఎంపిక మొక్కల పెంపకంపై శిక్షణ ఇస్తారు. ఆరోజు సాయంత్రం ప్రకృతి ఆధారిత సౌందర్య సాధనాలపై నిపుణుల ప్రసంగం వుంటుంది. రాత్రి స్లోపాయిజన్ చిత్ర ప్రదర్శన వుంటుంది.

9వ తేదీన ప్రఖ్యాత ఆహార శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలీ ప్రసంగం ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారంపై ఆయన ప్రసంగిస్తారు. ప్రకృతి పంటల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాలను వివరిస్తారు. ఈ సందర్భంగా సహజ ఆహార వంటకం పోటీలు జరుగుతాయి.

**ఆకర్షణీయంగా ప్రకృతి ఆధారిత పంటలు, ఉత్పత్తులు ప్రదర్శన**

రైతు మేళాలో భాగంగా 100 స్టాల్స్‌తో ఎగ్జిబిషన్ ఏర్పాటు అవుతుంది. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఆ పంటను ప్రాసెసింగ్ చేస్తున్న స్వయం సేవక సంఘాలు, వ్యాపారులు ఇందులో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ స్టాల్స్ తెరిచి ఉంటాయి. ప్రవేశం పూర్తిగా ఉచితం. సంబంధించిన రైతులతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రకృతి ఉత్పత్తుల విక్రేతలు ఇందులో పాల్గొంటున్నారు.

సత్తి రామకృష్ణారెడ్డి. అధ్యక్షులు ఆహ్వాన సంఘం, జె కుమారస్వామి. భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎం ఎస్ ఎన్ రాజు. గో ఆధారిత వ్యవసాయం దారుల సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులుగా పాల్గొననున్నారు.

# బరి తెగించిన భాష్యం

- విద్యార్థులపై ప్రిన్సిపాల్ దాడిపై డిఈఓ విచారణ
- ప్రిన్సిపాల్‌పై క్రిమినల్ చర్యలకు సిఫార్సు
- సస్పెండ్ చేయాలని మేనేజ్‌మెంట్‌కు ఆదేశం

అనకాపల్లి : స్థానిక భాష్యం స్కూల్‌లో ఇద్దరు విద్యార్థులను ప్రిన్సిపాల్ శేషగిరి అతి దారుణంగా బెత్తంతో కొట్టి హింసించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడం, వాటిని కొంత మంది వాట్సాప్‌లో పెట్టడంతో జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి స్పందించి గురువారం భాష్యం స్కూల్‌ను సందర్శించి పిన్సిపాల్, సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులను జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ భాష్యం స్కూల్‌లో విద్యార్థులపై ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు దారుణమైన చర్య అని అన్నారు. పద్ధతి ప్రకారం పాఠాల చెప్పాల్సిన ఉపాధ్యాయులే అతి దారుణంగా ప్రవర్తించడం.. బెత్తంతో కొట్టడం దారుణమని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్య బోధించే ఉపాధ్యాయులు ఆ నియమాలు పాటించాలని లేని పక్షంలో వారిపై క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా అప్పటికీ దారిలోకి రాకపోతే ఆ స్కూల్ అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు.




భాష్యం స్కూల్‌లో జరిగిన సంఘటనపై ప్రిన్సిపాల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి సదరు ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ర్యాంకుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టే ఇలాంటి చర్యలను విద్యా శాఖ సహించదని అన్నారు.



ఇదిలా ఉండగా సంఘటనపై సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం, జిల్లా అద్యక్షులు సురేష్, సౌజన్య, జగ్గారావు తదితరులు బృందం విచారణకు వచ్చారు. ప్రిన్సిపాల్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇద్దరు విద్యార్థులను తీవ్రంగా గాయపర్చడమే కాకుండా వారి శరీరంపై నాలుగు చోట్ల గాయాలు గుర్తించినట్లు తెలిపారు. విద్యార్థులను కొట్టే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. క్రిమినల్ కేసు నమోదు, చర్యలకు ఎస్పీని, జిల్లా కలెక్టర్‌ను కలిసి నివేదిక అందజేస్తామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా విద్యార్థుల తల్లిదండ్రులు మా అంగీకారమే ప్రిన్సిపాల్ ఇలా చేశారని చెప్పగా వారిపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరే ఇలా ప్రోత్సహించమని చెప్పినట్లు లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని అప్పుడు మీపై కూడా కేసు నమోదుకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.

జరిగిన తప్పును అంగీకరించిన ప్రిన్సిపాల్ ఇలాంటి తప్పు మళ్లీ జరగదని ఒక్క అవకాశం ఇవ్వాలని వారిని కోరారు. రిపోర్టు జిల్లా ఎస్పి, కలెక్టర్‌కు అందజేస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా వికేంద్రీకరణ

- చంద్రబాబు ఉత్తరాంధ్ర ద్రోహి - విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలి
- కె.కె.రాజు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు




విశాఖ సిటీ : పరిపాలన రాజధాని చేయడానికి అన్నివిధాలా సౌకర్యమైన ప్రదేశం విశాఖ నగరమేనని ఈ ప్రాంతంలో రావాలంటే అందరికి అనుకువా రవాణా సౌకర్యాలు ఉన్నాయని ఇటు జల రవాణా, వాయు రవాణా మరియు ఇతర రవాణా సౌకర్యాలు అనుకువగా ఉన్నాయని తక్కువ ఖర్చుతో అన్ని అభివ ృద్ధి చేసుకోవచ్చని విశాఖ పరిపాలన రాజధాని మన ఉత్తరాంధ్ర ప్రజల హక్కు అని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రతిపాదించబడిన పరిపాలన వికేంద్రీకరణ విధానాలను వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు వ్యవహరించిన ధోరణికి, ప్రసంగాలకు, విధానాలకు వ్యతిరేకంగా, తెలుగుదేశం పార్టీ విధానాలను ఖండిస్తూ ప్రభుత్వ ప్రతిపాదనలను స్వాగతిస్తూ ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూ గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో గురుద్వారా జంక్షన్లో భారీ ర్యాలీ మరియు మానవహారం చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని చేయటకు అన్ని విధాలుగా అనుకూల ప్రదేసమన్నారు. ఈ విషయంలో చంద్రబాబు అడ్డుకకుంటు ఉత్తరాంధ్ర ద్రోహిగా మిగిలారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు రొంగలి జగన్నాధం, సత్తి రామకృష్ణ రెడ్డి, గుంటూరు నరసింహమూర్తి,అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి,మరియు పార్లమెంట్, సిటీ, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు

యానాం : స్థానిక పర్యటనకు వచ్చిన పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. గతంలో నీవు పర్యటనకు వచ్చినప్పుడు ఒత్తిడి మేరకు గుండెపోటు వచ్చి చనిపోయిన యానం దళిత ఉద్యోగి ముడికి అప్పారావును పరామర్శించిన దాఖలాలు లేవు. సంఘటన జరిగిన సమయంలో కేవలం 30 మీటర్ల దూరంలో ఉన్న నీవు మృతి చెందిన వ్యక్తిని గాని, మృతుని కుటుంబాన్ని గాని పరామర్శించేందుకు మనసు రాలేదు.

ఈరోజు పర్యటనకు వచ్చిన నీవు మీ సొంత మీడియా మనిషి అనారోగ్యానికి గురై కాకినాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే హుటాహుటిన అధికారులతో కలిసి వెళ్లి పరామర్శించారు. గవర్నర్ ఉన్న మీరు అందరికీ సమాన భావంతో చూడాలి తప్ప సరైంది కాదని యానం ప్రజలు దీనిని గమనిస్తున్నారన్నారు .

అదేవిధంగా గవర్నర్ వైఖరిని యానాం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు బడుగు బలరాం, గిడ్ల చంద్రరావు, పెండెం సూర్యప్రకాష్, లంక వెంకన్నబాబులు తప్పుపట్టారు. యానాం దళితుల పట్ల పక్షపాతం తగదన్నారు.

యానాం ఉద్యోగి చనిపోతే పరమర్శించాని నీవు మీ ప్రతినిధులు అనారోగ్యంకు గురైతే యానాం నుండి కాకినాడ వెళ్ళరు. అందరని సమాబావంతో చూడలేలప్ప ఇవిదంగా పక్షపాతం చూపడం సరైందికాదన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com